# ఆర్టీసీ బస్సు ఢీకొని వ్యక్తి మృతి

**ఆమనగల్లు, ఆగస్టు31, ప్రభాతవార్త:**
ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని విఠాయిపల్లి గ్రామ సమీపంలో గురువారం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఆర్టీసీ బస్సు ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టగా ప్రమాదంలో వ్యక్తి అక్కడికక్కడే కన్నుమూసాడు. స్థానిక ఎస్సై బల్‌రాంనాయక్ కథనం ప్రకారం హైదరాబాద్‌లోని అలియాబాద్ ప్రాంతానికి చెందిన తోకల వినోద్‌కుమార్(30) నగరంలో మెకానిక్ వృత్తిని కొనసాగిస్తున్నాడు. హైదరాబాద్ నుండి కల్వకుర్తికి ద్విచక్రవాహనంపై బయలుదేరి వెళుతుండగా ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని విఠాయిపల్లి గ్రామ సమీపంలోని హనుమాన్ టెంపుల్ దగ్గర అచ్చంపేట డిపోకు చెందిన టిఎస్ 06యుఏ 9378బస్సు ఢీకొన్నది. ప్రమాదంలో వినోద్‌కుమార్‌కు తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. ఆమనగల్లు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

**వార్త**

# మంత్రి మహేందర్ రెడ్డి ఇంట్లో రక్షాబంధన్ సందడి

## - మహేందర్ రెడ్డికి రాఖీ కట్టిన సోదరీ నర్మదారెడ్డి



మంత్రికి రాఖీ కడుతున్న సోదరీ నర్మదారెడ్డి



మంత్రి కుమారుడు రినిష్‌రెడ్డికి రక్షాబంధన్ కడుతున్న కూతురు మనీషారెడ్డి

**రంగారెడ్డిజిల్లా ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 31, (ప్రభాతవార్త) :**
మంత్రి కుమారుడు రినిష్‌రెడ్డికి రాఖీ కట్టిన కూతురు మనీషారెడ్డి రక్షాబంధన్ విడత రాష్ట్ర మంత్రి మహేందర్‌రెడ్డి ఇంట్లో సందడిగా సాగింది.. అనుబంధాలకు, ఆత్మీయతకు ప్రతికగా రక్షాబంధన్ నిలుస్తుంది అని తెలంగాణ రాష్ట్ర సమాచార, పౌర సంబంధాలు గనుల, భూగర్భవనరుల శాఖ మంత్రి డాక్టర్ పట్నం మహేందర్‌రెడ్డి అన్నారు. రక్షా బంధన్‌ను పురస్కరించుకొని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో సోదరీమణి పి.నర్మదారెడ్డి సోదరుడు మంత్రి మహేందర్‌రెడ్డికి రాఖీ కట్టారు. అలాగే మంత్రి కుమారుడు పట్నం రినీష్ రెడ్డికి సోదరీ మనిషారెడ్డి రాఖీ కట్టి పండగ శుభాకాంక్షలు తెలిపారు. వికారాబాద్ జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ పట్నం సునిత మహేందర్‌రెడ్డి తమ సోదరులు కృష్ణారెడ్డి, జగన్మోహన్‌రెడ్డిలకు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. షాబాద్ జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డికి సోదరీ అనూష రాఖీ కట్టారు. అలాగే కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డికి సోదరి నర్మదాదేవి రాఖీ కట్టారు. అనంతరం పరస్పరం మిఠాయిలు తినిపించారు. అలాగే తాండూరు మాజీ మున్సిపల్ ఛైర్‌పర్సన్ కొత్రిక విజయలక్ష్మి, బీఆర్‌ఎస్ పార్టీ శంషాబాద్ మహిళా విభాగం నాయకురాలు దీప మల్లేష్ తదితరులు మహేందర్‌రెడ్డికి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ... భారత దేశంలోని సంస్కృతి, సంప్రదాయాలలో మహోన్నతమైంది రక్షాబందన్ అని అన్నారు. కులాలు, మతాలు, ప్రాంతాలు, భాషలు, సంస్కృతులు భిన్నంగా ఉన్న సోధర భావాన్ని అత్మీయతను చాటుకునేందుకు రక్షాబంధన్ ఎంతో దూరం చేస్తుందని అన్నారు. మహిళందరీకి రక్షాబంధన్ శుభాకాంక్షలు మరోసారి చెప్పారు.

### సోదరుని ఇంట్లో మంత్రి సబితా ఇంద్రారెడ్డి రక్షబంధన్ వేడుకలు

అన్నా చెల్లెళ్ల అనుబంధానికి, అక్కా తమ్ముళ్ల అనురాగానికి ప్రతీకగా నిలిచిన రాఖీ పండగను గురువారం తెలంగాణ విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి తన సోదరులు నర్సింహ్మారెడ్డికి రాఖీ కట్టి ఘనంగా జరుపుకున్నారు. గురువారం ఉదయం సోదరుని ఇంటికి వెళ్లి మంత్రి రక్షాబంధన్ వేడుకలు జరుపుకున్నారు. రాఖీ కట్టిన అనంతరం సోదరుడిని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... తెలంగాణ ప్రజలందరికీ రాఖీ పండగ శుభాకాంక్షలు తెలిపారు. అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలిచే ఈ రాఖీ పండగను ఆడపడుచులందరు ఘనంగా జరుపుకోవాలని ఆమె ఆకాంక్షించారు.



సోదరుడు నర్సింహ్మారెడ్డికి రాఖీ కడుతున్న మంత్రి సబితాఇంద్రారెడ్డి

# అద్దె భవనాల్లో తహసీల్దార్,ఎంపిడిఓ కార్యాలయాలు

**-ఎంసిపల్లి కొత్త మండలం ఏర్పడి నాలుగు ఏళ్లు గడుస్తునా పక్కా భవనాలకు నోచుకోని వైనం**

**-సిఎం కెసిఆర్ దత్తత మండలంలో నెలకొన్న పరిస్థితి**



మూడుచింతలపల్లి మండల తహసీల్దార్ కార్యాలయం అద్దె భవనంలో కొనసాగుతున్న దృశ్యం

**శామీర్‌పేట (మేడ్చల్ జిల్లా ప్రతినిధి) ఆగస్టు 31, ప్రభాతవార్త**
సిఎం కెసిఆర్ దత్తత తీసుకున్న మూడుచింతలపల్లి (ఎంసిపల్లి) గ్రామాన్ని నాలుగు ఏళ్ల కిందట సిఎం నూతన మండలాన్ని ఏర్పాటు చేశారు. మేడ్చల్ జిల్లాలోని మూడుచింతలపల్లి మండల కేంద్రంలో తహసీల్దార్, ఎంపిడిఓ కార్యాలయాలను అద్దె భవనాల్లోనే నాడు ప్రారంభించుకోవటం జరిగింది. గత నాలుగేళ్ల నుంచి కూడ ఆ తహసీల్దార్, ఎంపిడిఓ కార్యాలయాలు ఇప్పటికీ అద్దె భవనాల్లోనే కొనసాగుతున్నాయి. ఈ మండల స్థాయి కార్యాలయాలకు పక్కా భవనాలను నిర్మించటానికి కూడ నోచుకోలేదని చెప్పవచ్చు. ప్రభుత్వ భూములు మండల కేంద్రంలో ఉన్నప్పటికీ ఇతర వాటికి కేటాయించినప్పటికీ మండల తహసీల్దార్, ఎంపిడిఓ కార్యాలయాలకు మాత్రం భూముల కేటాయింపులో జాప్యం జరగటంతో పాటు పక్కా భవనాల నిర్మాణాలకు నిధులు మంజూరు చేసి నిర్మాణాలకు శ్రీకారం చుట్టటం లేదని చెప్పవచ్చు. అయితే ఈ మూడుచింతలపల్లి మండలం కిందకు శామీర్‌పేట మండల పరిధిలో ఉన్న మూడుచింతలపల్లికి సమీప గ్రామాలుగ ఉన్న వాటిలో 17 రెవెన్యూ గ్రామాలను తహసీల్దార్ కార్యాలయ పరిధిలో, 13 గ్రామపంచాయతీలను మండల పరిషత్ పరిధిలో (ఎంపిడిఓ) ఏర్పాటు చేసి మూడుచింతలపల్లిని (ఎంసిపల్లి) కొత్తమండలంగ గత నాలుగు సంవత్సరాల కిందట ఏర్పాటు చేయటం జరిగింది. అయితే గతంలో ఆరేళ్ల కింద శామీర్‌పేట ఉమ్మడి మండలం కింద ఉన్న మూడుచింతలపల్లిని, లక్ష్మాపూర్‌ను, కేశవరం గ్రామాలను సిఎం కెసిఆర్ ముందుగా దత్తత తీసుకోవటం జరిగింది. ఆయా గ్రామాలను సిఎం కెసిఆర్ సందర్శించి గ్రామసభలు ఏర్పాటు చేసి గ్రామాల్లో ఉన్న సమస్యలను తెలుసుకుని ఆయా గ్రామాల అభివృద్ధికి సుమారు 69కోట్ల రూపాయలను మంజూరు చేయటంతో పాటు పలు అభివృద్ధి పనులను 80శాతం వరకు పూర్తి చేసి ప్రారంభించటం కూడ జరిగింది. మరి కొన్ని అభివృద్ధి పనులు ఇప్పటికీ పెండింగ్‌లో ఉన్నట్లు చెప్పవచ్చు. ఆ తరువాత కొన్నాళ్లకు నాలుగు సంవత్సరాల కిందట సిఎం కెసిఆర్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుని మూడుచింతలపల్లిని (ఎంసిపల్లి) నూతన మండలంగ ప్రకటించటం జరిగింది. ముందుగా మూడుచింతలపల్లి మండల తహసీల్దార్ కార్యాలయంను అద్దె భవనంలో మేడ్చల్ ఎమ్మెల్యే,రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి విచ్చేసి ప్రారంభించారు. మరి కొన్ని నెలల తరువాత మండల పరిషత్ ఎన్నికలకు ముందుగ శామీర్‌పేట ఉమ్మడి మండల పరిధిలో ఉన్న 23 గ్రామాల నుంచి 13 గ్రామాలను (గ్రామపంచాయతీలను) ఎంసిపల్లి మండలంలో విలీనం చేస్తూ నూతనంగ మూడుచింతలపల్లిలో ఎంపిడిఓ కార్యాలయంను కూడ ఆ పక్కనే అద్దె భవనంలో ప్రారంభించారు. నాటి నుంచి నేటి వరకు కూడ తహసీల్దార్ ఆఫీస్, ఎంపిడిఓ ఆఫీస్‌లు అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి. మూడుచింతలపల్లి మండల కేంద్రంలో పలు అభివృద్ధి పనులు చేపట్టినప్పటికీ మండల స్థాయి ఆ రెండు కార్యాలయాల పక్కా భవనాల గురించి మాత్రం పట్టించుకోలేదని స్పష్టం అవుతుంది. ఇకనైనా మూడుచింతలపల్లి (ఎంసిపల్లి) మండల కేంద్రంలో ప్రభుత్వ భూములను కేటాయించి తహసీల్దార్, ఎంపిడిఓ కార్యాలయాలకు పక్కా భవనాలను నిర్మించాలని ఆ మండల ప్రజలు, పలువురు ప్రజాప్రతినిధులు కూడ కోరుతున్నారు. ఎంసిపల్లి మండల కేంద్రంలో స్టేడియం నిర్మాణం, ఆరోగ్యకేంద్రం భవన నిర్మాణం, మినీపంక్షన్‌హాల్, రైతువేధిక భవనం నిర్మించినప్పటికీ, పలు అభివృద్ధి పనులు చేపట్టినప్పటికీ, తహసీల్దార్, ఎంపిడిఓ కార్యాలయాలకు మాత్రం పక్కా భవనాలను నిర్మించటానికి శ్రీకారం చుట్టకపోవటంతో నేటికి అద్దె భవనాల్లో కొనసాగుతూ అభివృద్ధికి విద్దూరంగ కనిపిస్తుందని స్పష్టం అవుతోంది. మూడుచింతలపల్లి మండల పరిషత్ పరిధిలో ఎంపిపి, జడ్పీటిసి, వైస్‌ఎంపిపి, కోఆప్షన్‌సభ్యులు, ఎంపిటిసిలు, సర్పంచులు మండల పరిధిలో ఉన్నారు. సిఎం కెసిఆర్ ధరణి పోర్టల్‌ను కూడ సిఎం దత్తత గ్రామం మూడుచింతలపల్లి మండల తహసీల్దార్ కార్యాలయం వద్దనే రాష్ట్ర స్థాయిలో సిఎం కెసిఆర్ ఎంసిపల్లికి విచ్చేసి ప్రారంభించిన సంగతి తెలిసిందే.



.మూడుచింతలపల్లి ఎంపిడిఓ కార్యాలయం అద్దె భవనంలోనే కొనసాగుతున్న దృశ్యం

మూడుచింతలపల్లి మండల కేంద్రంలో ఇకనైనా తహసీల్దార్, ఎంపిడిఓ కార్యాలయాలకు పక్కా భవనాలు నిర్మించటానికి ప్రభుత్వ భూములు కేటాయించి నిర్మాణ పనులు చేపట్టాలని పలువురు కోరుతున్నారు. కొత్త మండలం ఏర్పాటు చేసినా ప్రభుత్వ కార్యాలయాలకు పక్కా భవనాలు అంటూ లేకపోవటంతో అభివృద్ధికి విద్దూరంగ కనిపిస్తునట్లు పలువురు పేర్కొంటున్నారు. మండల కేంద్రంలో వాటికి పక్కా భవనాలను నిర్మించటానికి స్థానిక ఎమ్మెల్యే,మంత్రి మల్లారెడ్డి, జడ్పీచైర్మన్ ఎం.శరత్‌చంద్రారెడ్డి, సంబంధిత జిల్లా అధికారులు చొరవ తీసుకోవాలని మండల పరిధిలోని వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, ప్రజలు కోరుతున్నారు.

# మంత్రి మల్లారెడ్డికి రాఖీ కట్టిన ప్రజాప్రతినిధులు



మంత్రి మల్లారెడ్డికి శామీర్‌పేట ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు, యాడారం సర్పంచు సుజాతలు రాఖీలు కట్టిన దృశ్యం

**శామీర్‌పేట, మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 31, ప్రభాతవార్త**
రాఖీ పండుగను పురస్కరించుకుని రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి నివాసంకు శామీర్‌పేట మండల ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు, యాడారం సర్పంచు సుజాత వెళ్లి మంత్రి మల్లారెడ్డికి రాఖీలు కట్టారు. గురువారం ఉదయం శామీర్‌పేట మండలం నుంచి మంత్రి మల్లారెడ్డి నివాసంకు వెళ్లి ఆయనకు రాఖీలు వారు కట్టారు. మంత్రి మల్లారెడ్డి ఆశీస్సులను వారు అందుకున్నారు. మంత్రి మల్లారెడ్డి ఆశీస్సులు అందజేసి ఎంపిపికి, సర్పంచుకు కానుకలుగ నూతన బట్టలు అందజేశారు. పలువురు మహిళా ప్రజాప్రతినిధులు వెళ్లి మంత్రికి రాఖీలు కట్టి ప్రేమానురాగాలను, ఆప్యాయతలను పొందారు. మంత్రి మల్లారెడ్డి రాఖీలు కట్టిన వారికి వస్త్రాలను బహుకరించారు.
..శామీర్‌పేట ఉమ్మడి మండలంలోని పలువురు ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, గ్రామాల ప్రజలు రాఖీ పండుగను ఘనంగ జరుపుకున్నారు. అన్నా చెల్లెల్ల, అక్కా తమ్ముళ్ల అనుబంధాలతో రాఖీ పండుగను ఘనంగ జరుపుకున్నారు. సోదర, సోదరీ అనుబంధ భావాలతో రాఖీలను కట్టి ఆశీస్సులు అందజేశారు. ప్రేమానురాగాలను పలువురు పంచుకుని ఆప్యాయతను చాటుకున్నారు. శామీర్‌పేట, మూడుచింతలపల్లి మండలాలతో పాటు తూంకుంట మున్సిపాల్టీలోనూ వివిధ గ్రామాలలో రాఖీ పండుగను ప్రజలు ఘనంగ జరుపుకున్నారు.
..మేడ్చల్ జిల్లాలోని వివిధ మండలాల్లో, మున్సిపాల్టీలలో రాఖీపండుగను గురువారం ప్రజలు ఘనంగ జరుపుకున్నారు. అన్నతమ్ములను అక్కా,చెల్లెలు కలిసి రాఖీలు కట్టి ప్రేమానురాగాలను పంచుకున్నారు. ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజలు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

# ఫంక్షన్ హాల్ నిర్వాహకుల నిర్లక్ష్యంతో బాలుడి మృతి

## -కేసు నమోదు చేసిన పోలీసులు

**శంషాబాద్ ఆగస్టు31,ప్రభాతవార్త :**
శంషాబాద్ పట్టణంలోని మై ఫెయిర్ ఫంక్షన్ హాల్ నిర్వాహకుల నిర్లక్ష్యం కారణంగా పసి బాలుడి ప్రాణాలు గాలిలో కలిశాయి. ఈ సంఘటన వివాహ వేడుకలకు హాజరైన ఆ కుటుంబంలో విషాదం నింపింది. శంషాబాద్ పట్టణంలోని మై ఫెయిర్ ఫంక్షన్ హాల్‌లో బుధవారం వివాహ కార్యక్రమం జరిగింది. వివాహ కార్యక్రమంలో పాల్గొనడానికి నందిగామ గ్రామానికి చెందిన శ్రీకాంత్ రెడ్డి కుటుంబ సభ్యులు హాజరయ్యారు. శ్రీకాంత్ రెడ్డి కుమారుడు ఏడు సంవత్సరాల అభిజిత్ రెడ్డి కూడా వారితో పాటు వచ్చాడు. పెళ్లి సందర్భంగా అందరూ ఆ కార్యక్రమంలో ఉండగా అప్పటివరకు ఆడుతూ పాడుతూ ఉన్న అభిజిత్ రెడ్డి కనిపించకపోవడంతో తల్లిదండ్రుల్లో ఆందోళన మొదలైంది. ఎంత వెతికినా బాలుడి ఆచూకీ లభించకపోవడంతో శంషాబాద్ ఆర్జీఐఏ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫంక్షన్ హాల్ పరిసరాల్లో వేతికగా బుధవారం రాత్రి ఆ బాలుడి మృతదేహం ఓ నీటి గుంటలో కనిపించింది. ఫంక్షన్ హాల్ ఆవరణలో ఎలాంటి భద్రతా లేకుండా ఏర్పాటు చేసిన ఓ గుంతలోకి మురికినీరు వదులుతున్నారు. ఫంక్షన్ హాల్ నుండి వృధాగ వెళ్లే నీటిని ఆ గుంటలోకి మళ్లించారు. ఆడుకుంటూ అటుగా వెళ్లిన చిన్నారి బాలుడు ఆ గుంతలో పడి మృత్యువాత పడ్డాడు. విషయం తెలుసుకున్న బాలుడి తల్లి దండ్రులు బంధువులు కన్నీరు మున్నేరుగా రోదించారు. పెళ్లిళ్లకు ఇతర శుభకార్యాలకు లక్షలాది రూపాయలు వసూలు చేస్తూ కనీస భద్రతా చర్యలు తీసుకోకపోవడం పట్ల వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. నిర్లక్ష్యం కారణంగానే నిండు ప్రాణం బలయిందని అందుకు కారణమైన ఫంక్షన్ హాల్ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. మై ఫెయిర్ ఫంక్షన్ హాల్‌ను వెంటనే సీజ్ చేయాలని డిమాండ్ చేశారు.

# ప్రజల సమస్యలను తెలుసుకున్న ఎమ్మెల్యే

**- బొంరాస్‌పేట్ మండల కేంద్రంలో మన ఊరు మన ఎమ్మెల్యే కార్యక్రమం**

**-గడపగడపకు తిరిగి సమస్యలు తెలుసుకున్న ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి**



ప్రజల సమస్యలను తెలుసుకుంటున్న ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి.

**బొంరాస్‌పేట్,ఆగస్టు31,ప్రభాతవార్త :**
మన ఊరు-మన ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా బొంరాస్‌పేట్ మండల కేంద్రంలో వివిధ వార్డులలో గురువారం ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి గడపగడపకు తిరుగుతూ ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. గ్రామంలో పర్యటిస్తూ ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న కూడా ప్రజసమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఇండ్ల పరిశుభ్రంగా ఉంచడంతోపాటుగా ఇండ్ల మధ్యలో ఉన్న పెంటకుప్పలను వెంటనే తొలగించి పారిశుద్ధ్య పనులను చేపట్టాలని, పాతబావులను పూడ్చివేయడం లేదా వాటిపై పైకప్పులను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీలను పరిశీలించి డ్రైనేజీ కాలువలను శుభ్రంచేయడంతోపాటు అవసరమై చోటకొత్తవి నిర్మిచాలన్నారు. అంగన్‌వాడి, ప్రభుత్వ పాఠశాల అదనపు గదుల నిర్మాణంను పరిశీలించి అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. మీషన్‌భగీరథ ద్వార ప్రతిరోజు త్రాగునీరు అందించడంతోపాటు అవసరమైన వారికి కోత్తగా నల్ల కనెక్షన్లు ఇచ్చి ప్రతి ఇంటికి త్రాగునీరు అందించి అవసరమైన చోటగేట్‌వాల్వ్ ఏర్పాటు అందరికి అందేవిధంగా చేసి ప్రతివారం ట్యాంకులను శుభ్రంచేయాలని సూచించారు. అవసరమైన చోట కోత్త విద్యుత్ లైన్ల ఏర్పాటుతోపాటు ఇళ్లపై ఉన్న లైన్లను తీయడం, వైర్లను సరిచేయడం చేయాలని విద్యుత్ అధికారులకు సూచించారు. గ్రామంలో తిరుగుతున్న ఎమ్మెల్యేకు రెండుపడకలు, రుణమాఫీ, త్రాగునీరు, పారిశుద్ధ్యం వంటి అనేక సమస్యలను ప్రజలు వివరించడంతో సంబంధిత అధికారులు ప్రజసమస్యలను వెంటనే పరిష్కరించాలని అయన ఆదేశించారు. అనంతరం స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా బ్యాంకు మేనేజర్‌ను కలిసి ప్రభుత్వం అందించిన రైతురుణమాఫీ గురించి మాట్లాడారు. రైతులకు ఎలాంటి సమస్యలు రాకుండా రుణమాఫీ ప్రక్రియను పూర్తిచేయాలని అయన సూచించారు. కార్యక్రమంలో ఎంపిడిఓ వెంకన్నగౌడ్, ఎంపిఓ పాండు నాయక్, వివిధ శాఖల అధికారులు, బిఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గోన్నారు.

# ఓ వైపున హరితహారం అంటూనే..మరో వైపున చెట్ల నరికివేత



అలియాబాద్ చౌరస్తా నుంచి అలియాబాద్ గ్రామానికి వెళ్లె మెయిన్‌రోడ్డు పక్కలనే చెట్లను నరికివేసిన దృశ్యం

**-ఇదీ విద్యుత్ అధికారుల,సిబ్బంది తీరు**

**-విద్యుత్ సమస్యకు అంతరాయం పేరుతో కొమ్మల తొలగిస్తున్నాం అంటూనే చెట్లనే నరికివేస్తున్న వైనం**

**-అలియాబాద్ చౌరస్తా నుంచి గ్రామానికి వెళ్లె మెయిన్‌రోడ్డు పక్కలో దారుణ పరిస్థితి**

**శామీర్‌పేట, ఆగస్టు 31, ప్రభాతవార్త**
రాష్ట్ర ప్రభుత్వం హరితహారంలో భాగంగ విస్తారంగ రోడ్ల పక్కన మొక్కలు నాటటంతో పాటు వాటిని పెంచటానికి జాగ్రత్తలు తీసుకుంటు ఉండగ విద్యుత్ అధికారులు,సిబ్బంది మాత్రం విద్యుత్ సరఫరాకు ఇబ్బందికంగ చెట్లు ఉంటున్నాయని వాటి కొమ్మలు తొలగిస్తున్నామని అంటూ చెట్లనే నరికివేస్తున్న సంఘటనలు పలు చోట్ల స్పష్టంగ కనిపిస్తున్నాయి. శామీర్‌పేట మండలంలోని అలియాబాద్ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో అలియాబాద్ చౌరస్తా నుంచి అలియాబాద్ గ్రామానికి వెళ్లె వరకు మెయిర్‌రోడ్డుకు పక్కల ఉన్న హరితహారం చెట్లను కొన్ని చోట్ల అక్కడక్కడ చెట్లను నరికి వేసి ఉన్న దృశ్యాలు కనిపిస్తున్నాయి. కొన్ని చోట్ల మాత్రం చెట్ల కొమ్మలు తొలగిస్తునప్పటికి మరి కొన్ని చోట్ల మాత్రం చెట్లను అడ్డంగ నరికివేసిన దాఖలాలు ఆ రోడ్డు వెంట ఉన్న చెట్లను పరిశీలిస్తే స్పష్టంగ కనిపిస్తాయని చెప్పవచ్చు. హరితహారం చెట్లు విద్యుత్ వైర్ల కింద ఉండటం వల్లనే చెట్ల కొమ్మలను తొలగిస్తున్నామని విద్యుత్ అధికారులు, సిబ్బంది పేర్కొనటం సాధారణంగ వినిపిస్తున్నా, కొందరు మాత్రం విద్యుత్ సరఫరాకు అంతరాయం కల్గిస్తున్నాయని పెంచిన హరితహారం చెట్లనే అక్కడక్కడ నరికివేసిన వాటిని పరిశీలిస్తే స్పష్టం అవుతుంది. చెట్ల కొమ్మలను తొలగించకుండ అక్కడక్కడ చెట్లనే పలు చోట్ల మధ్యలోకి నరికివేయటాన్ని పలువురు విమర్శిస్తున్నారు. హరితహారంలో మొక్కలు నాటాలని, చెట్లను పెంచాలని సంబంధిత అధికారులు సూచిస్తుండగ విద్యుత్ అధికారులు, సిబ్బంది మాత్రం దగ్గర ఉండి కొమ్మలను తొలగించకుండ చాలా చోట్ల చెట్లను నరికి వేయటం పట్ల పలువురు విమర్శలు వ్యక్తం చేస్తున్నారు. రోడ్ల పక్కన మొక్కలు నాటాలని నాడు యుద్ధ ప్రాతిపదికన నాటటం జరిగింది. వాటిని పెంచిన తరువాత వాటి పని విద్యుత్ అధికారులు భరతం పడుతున్నట్లు చెప్పవచ్చు. విద్యుత్ వైర్లకు కొమ్మలు తగలకుండ కొమ్మలు తొలగిస్తున్నట్లు చెబుతున్నప్పటికీ కొన్ని చోట్ల మాత్రం పెంచిన చెట్లను విద్యుత్ వైర్ల కింద ఉన్నాయని వాటిని నరికివేయటం ఎంత వరకు సబబు అని రోడ్డున వెళ్లె వారు పలువురు కూడ ప్రశ్నిస్తున్నారు. విచారణ జరిపి చెట్ల నరికివేతపై తగు చర్యలు తీసుకోవాలని, ఇక ముందు హరితహారం చెట్లను నరికి వేయకుండ, కొమ్మలు తొలగించే విధంగ చూడాలని పలువురు సూచిస్తున్నారు. అలియాబాద్ నుంచి లక్ష్మాపూర్ వరకు వెళ్లె పలు గ్రామాల్లో ఆర్‌అండ్‌బి మెయిన్ రోడ్ల పక్కన హరితహారం చెట్లను నాటటం జరిగింది. రోడ్డుకు ఇరువైపుల ఉన్న పలు చోట్ల కూడ విద్యుత్ వారు చెట్ల కొమ్మలు తొలగిస్తూనే, మరి కొన్ని చోట్ల చెట్లను నరకటం కూడ సాధారణంగ కనిపిస్తుంటాయని చెప్పవచ్చు. ఇకనైనా విద్యుత్ అధికారులు హరితహారం మొక్కల విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని, లేకుంటే మాత్రం మొక్కలు నాటటం ఎందుకు, వాటిని నరకటం ఎందుకు అని ఓ సారి ఆత్మపరిశీలన చేసుకుని ఆలోచిస్తే బాగుంటుందని పలువురు సూచిస్తున్నారు. చెట్లను నరికివేస్తే వెంటనే తగు చర్యలు తీసుకోవాలని పలువురు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# సమాజ హితం కోసం గ్రేహౌండ్స్ త్యాగాలు మరువలేనివి

**- గ్రేహౌండ్స్, ఆక్టోపస్ అడిషనల్ డీజీపీ విజయ్‌కుమార్**

**- తరగతి గదులను ప్రారంభించిన అడిషల్ డీజీపీ, సైబరాబాద్ సీపీ స్టీఫెన్‌రవీంద్ర**



అదనపు తరగతి గదులను ప్రారంభిస్తున్న అధికారులు

**రంగారెడ్డిజిల్లా ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 31, (ప్రభాతవార్త) :**
సైబరాబాద్ పోలీస్ కమీషనరేట్ పరిధిలోని నార్సింగ్ పోలీస్‌స్టేషన్ లిమిట్స్‌లోని తెలంగాణ గ్రేహౌండ్స్‌లో ఉన్న వాగ్దేవి స్కూల్‌లోని నూతన తరగతి గదులను గురువారం గ్రేహౌండ్స్ అండ్ ఆక్టోపస్ అడిషనల్ డీజీపీ విజయ్‌కుమార్, సైబరాబాద్ సీపీ స్టీఫెన్ రవీంద్ర ఆర్క్ ఫౌండేషన్ సభ్యులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సమాజం కోసం, సమాజ హితం కోసం గ్రేహౌండ్స్ త్యాగాలు మరువలేనివన్నారు సమాజం కోసం గ్రేహౌండ్స్ పోలీస్ సిబ్బంది చేస్తున్న త్యాగాలను కొనియాడారు. సిబ్బంది విధుల్లో భాగంగా అనేక రోజుల పాటు ఆడవుల్లో ఉంటూ కుటుంబ సభ్యులకు దూరంగా ఉంటూ అనేక సవాళ్లతో విధులు నిర్వర్తిస్తారన్నారు. గ్రేహౌండ్ సిబ్బంది కుటుంబ సభ్యుల సంక్షేమానికి ఎంత చేసినా తక్కువేనన్నారు. వ్యాస్ నగర్ గ్రేహౌండ్స్‌లో ప్రస్తుతం కొనసాగుతున్న వాగ్దేవి స్కూల్లో విద్యార్థులకు తరగతి గదుల కొరత ఉందని, అడిగిన వెంటనే నూతన తరగతి నిర్మించేందుకు, ముందుకు వచ్చిన సైబరాబాద్ పోలీస్ కమీషనర్ స్టీఫెన్ రవీంద్ర, ఆర్క్ పౌండేషన్ సిబ్బందికి అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం సీపీ స్టీఫెన్ రవీంద్ర మాట్లాడుతూ.. సివిల్ సర్వీసెస్ ఆఫీసర్స్ ఐపీఎస్ ట్రైనింగ్ పూర్తైన తర్వాత మొదటగా గ్రేహౌండ్స్ పోస్టింగ్‌కు వస్తారన్నారు. తాను గ్రేహౌండ్స్‌కు వచ్చిన ప్రతి సారి సొంత ఇంటికి వచ్చినట్లు ఉంటుందన్నారు. ఎన్‌ఎస్ బాటీ సాన్నిహిత్యంతో తాము ట్రైనింగ్‌లో ట్యాక్టిక్స్ నేర్చుకుని ఫీల్డ్‌లో అనేక విజయాలను సాధించామన్నారు. హైదర్‌గూడలోని సెయిర్ పాల్స్ స్కూల్‌లో 88 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు కలిసి ఆర్క్ ఫౌండేషన్‌ను ఏర్పాటు చేసి సమాజానికి తమ వంతు సాయం అందిస్తున్నారన్నారు. ఇలాంటి ఆర్క్ ఫౌండేషన్‌లో తాను సభ్యుడిగా ఉన్నందుకు గర్వంగా ఉందన్నారు. గతంలో 2004వ సంవత్సరం జూన్ 21వ తేదిన అనురాగ్ శర్మ ఐజీపీ గ్రేహౌండ్స్ వారిచే వ్యాస్ నగర్‌లోని తెలంగాణ గ్రేహౌండ్స్‌లో వాగ్దేవి స్కూల్ ప్రారంభించారన్నారు. అనంతరం తిరిగి గోవింద్ సింగ్ అడిషనల్ డీజీపీ ఆపరేషన్స్ తెలంగాణ వారిచే ఎన్‌ఎస్ బాటి, తాను గ్రేహౌండ్స్ జీఐజీగా ఉన్న సమయంలో 2015వ సంవత్సరం జూన్ 11న వ్యాస్ నగర్‌లోని తెలంగాణ గ్రేహౌండ్స్‌లో సిబ్బంది పిల్లల కోసం వాగ్దేవి ప్రీప్రైమరీ స్కూల్ నూతన తరగతి గదులను ప్రారంభించారన్నారు. పోస్టు కోవిడ్ తర్వాత.. 2022వ సంవత్సరంలో మొత్తం 320 మంది విద్యార్థులతో, ఒక్కో క్లాసులో 40 మంది విద్యార్థులతో 8 తరగతి గదులు ఉండేవన్నారు. పెరిగిన విద్యార్థుల సంఖ్య మేరకు ప్రస్తుతం విద్యార్థుల సౌకర్యార్థం మరో నాలుగు కొత్త తరగతి గదులను నిర్మించామన్నారు. వాగ్దేవి స్కూల్ విద్యార్థుల సంక్షేమానికి నాలుగు తరగతి గదులను నిర్మించిన ఆర్క్ పౌండేషన్ ను అభినందిస్తున్నామన్నారు. తరగతి గదుల్లో ఎండ వేడిమి తగలకుండా ఇన్సులేటింగ్ మెటీరియల్‌ను ఫిట్ చేసిన రాజేష్ కార్పోరేషన్ ప్రోప్రైటర్ రాజేష్‌కుమార్ అగర్వాల్, అతను కుమారుడు గౌరవ్ అగర్వాల్‌ను సీపీ అభినందించి సత్కరించారు. గ్రేహౌండ్స్ సిబ్బందికి ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్క్ ఫౌండేషన్ అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, సభ్యుడు కెపీ శ్రీనివాస్, బి.రోహిత్ రాజు, గ్రూప్ కమాండర్ ఆపరేషన్స్ అండ్‌ట్రైనింగ్ ఎం.రమేష్, గ్రూప్ కమాండ్ కొలోనియల్ సోమేశ్వర్‌సింగ్, కన్సల్టెంట్ జి.దయానంద్, ఓఎస్డీ ఆపరేషన్స్, బి.వినాయకరావు తదితరులు పాల్గొన్నారు.

## 2న శామీర్‌పేట నల్సార్‌లో స్నాతకోత్సవ కార్యక్రమం

**-సుప్రీంకోర్టు న్యాయమూర్తుల రాక**

**శామీర్‌పేట, ఆగస్టు 31, ప్రభాతవార్త :** సెప్టెంబరు 2వ తేదీన ఉదయం శామీర్‌పేటలోని నల్సార్ లా యూనివర్సిటీలో 20వ స్నాతకోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నందున నల్సార్ అధికార వర్గాల వారు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నారు. శనివారం ఉదయం 11గంటలకు నల్సార్ లా యూనివర్సిటీలో స్నాతకోత్సవ కార్యక్రమం ప్రారంభం కానుంది. దీనికి ముఖ్య అతిథిగా సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సంజయ్ కిషన్ కౌల్ విచ్చేసి స్నాతకోత్సవాన్ని ప్రారంభించనున్నారు. గౌరవ అతిథిగా సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పిఎస్ నర్సింహ్మ విచ్చేస్తున్నారు. వీరితో పాటు తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్,నల్సార్ చాన్స్‌లర్ అలోక్ ఆరాదే, రాష్ట్ర న్యాయశాఖ మంత్రి ఎ.ఇంద్రకరణ్‌రెడ్డిలు విచ్చేస్తున్నారు. ఈ స్నాతకోత్సవ కార్యక్రమాన్ని ఘనంగ నిర్వహించటానికి నల్సార్ వైస్‌చాన్స్‌లర్ ప్రొ.శ్రీకృష్ణదేవరావు, ప్రొ.కె.విద్యులతరెడ్డిలు,ప్రొఫెసర్లు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. శామీర్‌పేట నల్సార్ లా యూనివర్సిటీలో న్యాయవిద్యను అభ్యసించిన పలువురు విద్యార్థులకు స్నాతకోత్సవ కార్యక్రమంలో డిగ్రీ పట్టాలను అతిథిలు అందించనున్నారు. స్నాతకోత్సవ కార్యక్రమాన్ని ఘనంగ నిర్వహించటానికి అన్ని ఏర్పాట్లు సంబంధితులు చేస్తున్నారు.

# ఏబీవీపీ నాయకులపై శ్రీనిధి ఇంజినీరింగ్ కళాశాల సెక్యూరిటీ సిబ్బంది దాడి

**-విద్యార్థి సంఘం నాయకులపై దాడితో కళాశాల వద్ద తీవ్ర ఉద్రిక్తత**

**-బాధిత విద్యార్థి సంఘం ప్రతినిధులను పరామర్శించిన బిజెపి నేత ఎంపీపీ వైయస్ఆర్**

**-దాడికి పాల్పడిన వారిపై కేసు నమోదు చేసిన పోచారం ఐటీ కారిడార్ పోలీసులు**



శ్రీ నిధి ఇంజినీరింగ్ కళాశాలలో హెచ్‌వోడీతో మాట్లాడేందుకు లోపలికి వెళ్లేందుకు యత్నించిన ఏబీవీపీ నాయకులపై అక్కడి సెక్యూరిటీ సిబ్బంది దాడికి పాల్పడి కొడుతున్న దృశ్యాలు

**ఘట్‌కేసర్ రూరల్, ఆగస్టు 31, ప్రభాతవార్త:** పోచారం మున్సిపల్ యంనంపేట్ పరిధిలోని శ్రీనిధి ఇంజనీరిగ్ కళాశాలలో ఏబీవీపీ విద్యార్థి నాయకులపై గురువారం కళాశాల సెక్యూరిటీ సిబ్బంది విచక్షణారహితంగా దాడికి పాల్పడ్డారు. దీంతో ఇరువురి విద్యార్థి నాయకులకు గాయాలైనాయి. కళాశాలలో చదువుతున్న విద్యార్థులను డిటేడ్ చేయమని చెప్పి విద్యార్థులను డిటేడ్ చేయడంతో విషయంతో తెలుసుకున్న ఏబీవీపీ విద్యార్థి నాయకులు సచిన్ నాయక్, ఆదిత్య కళాశాల హెచ్‌వోడీతో మాట్లాడేందుకు లోపలికి వెళ్లేందుకు యత్నించగా గేటు వద్ద సెక్యూరిటీగా ఉన్న సిబ్బంది ఇరువురు విద్యార్థి నాయకులను చుట్టుముట్టి పిడిగుద్దులు కురిపించారు. సెక్యూరిటీ గార్డులు విచక్షణా కోల్పోయి ఏబీవీపీ ప్రతినిధులను చితకబాదడంతో వారికి గాయాలైనట్లు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న బీజేపీ రాష్ట్ర నాయకుడు ఎంపీపీ వై. సుదర్శన్ రెడ్డి పోలీస్‌స్టేషన్‌వద్దకు చేరుకుని బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ సెక్యూరిటీ సిబ్బందితో ఏబీవీపీ నాయకులపై దాడికి పాల్పడాన్ని తీవ్రంగా ఖండించారు. కళాశాల యాజమాన్యంతో పాటు దాడికి పాల్పడిన సెక్యూరిటీ సిబ్బందిపై హత్యయత్నం కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కళాశాల యాజమాన్యం బీఆర్ఎస్ ప్రభుత్వ అండదండలతో దుర్మార్గంగా వ్యవహరిస్తుందని అన్నారు. కళాశాలలో చదువుతున్న విద్యార్థుల జీవితాలతో ఆటాలాడుతుందని అన్నారు. కళాశాల యాజమాన్యం నియంతలాగా వ్యవహరిస్తుందని అన్నారు. బీజేపీ విద్యార్థులకు అండగా నిలుస్తుందని అన్నారు.



ఏబీవీపీ నాయకులపై దాడి చేస్తున్న సెక్యూరిటీ సిబ్బంది

## ఏబీవీపీ నాయకులపై దాడికి పాల్పడిన సెక్యూరిటీ సిబ్బందిపై కేసు నమోదు

పోచారం ఐటీ కారిడార్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని యంనంపేట్ శ్రీనిధి ఇంజినీరింగ్ కళాశాలలో ఏబీవీపీ ప్రతినిధులపై దాడికి పాల్పడిన సెక్యూరిటీ సిబ్బందిపై కేసు నమోదు చేసినట్లు సీఐ అశోక్ రెడ్డి తెలిపారు. విద్యార్థి సంఘం నాయకులు సచిన్ నాయక్, ఆదిత్యలపై గురువారం దాడికి పాల్పడిన విషయమై మునుకుంట్ల మనోహర్ ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. విద్యార్థి సంఘం ప్రతినిధి ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టిన పోలీసులు దాడికి పాల్పడిన సందీప్, రాందాస్, ప్రశాంతజిత్‌దాస్, నవీన్ రోకాయా, అర్జున్ సింగ్, షేక్ అబ్దుల్ రహేనుమాలపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. వీరిలో అయిదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోచారం ఐటీ కారిడార్ సీఐ అశోక్ రెడ్డి తెలిపారు.

## మేడ్చల్‌లో ఘనంగా రక్షబంధన్



గుండ్లపోచంపల్లిలో అన్నకు రాఖీ కడుతున్న చెల్లి

**మేడ్చల్, ఆగస్టు 30. ప్రభాతవార్త ః** అక్కా, తమ్ముండ్ల అనుబందానికి ప్రతీకగా నలిచే రాఖీ పండుగలను మేడ్చల్ మండలంలో ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఉదయం నుంచే ఇంటి ఆడపడుచులు తల్లిగారింటికి రావడంతో ప్రతి ఇళ్లు సందడిగా మారింది. తనకు ఎళ్లకాలం రక్షణగా ఉండాలని సోదరుడికి సోదరి రాఖీ కట్టి మిఠాయిలు తినిపించారు. గ్రామగ్రామాన, పట్టణంలో ఏర్పాటు చేసిన రాఖీల దుకాణాలు కిటకిటలాడాయి. ప్రజా ప్రతినిధులు, నాయకులు తమ అనుబంద వారికి రాఖీ కట్టి సోదరి భావాన్ని చాటారు.

## పోచారం మున్సిపల్,ఘట్‌కేసర్ మండలంలో రాఖీ వేడుకలు



అవుశాపూర్‌లో రాఖీ పర్వదీనం సందర్భంగా ఎంపీపీ సుదర్శన్ రెడ్డికి తన సోదరి, సర్పంచ్ కావేరి తన సోదరుడికి రాఖీ కడుతున్న దృశ్యం.

**ఘట్‌కేసర్ రూరల్, ఆగస్టు 31, ప్రభాతవార్త:** రాఖీ పౌర్ణమి పర్వదీనం సందర్భంగా సోదరిమణులు తమ తమ సోదరులకు గురువారం రాఖీలు కట్టి ఘనంగా వేడుకలు జరుపుకున్నారు. ఘట్‌కేసర్‌లోని అవుశాపూర్‌లో ఎంపీపీ వై. సుదర్శన్‌రెడ్డి నివాసంలో సోదరి రాఖీ కట్టారు. గ్రామ సర్పంచ్ అయిన వై. కావేరి సోదరులకు రాఖీలు కట్టి వేడుకలు జరుపుకున్నారు. సోదరులకు సోదరిమణులు రాఖీలు కట్టి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. రాఖీ వేడుకలతో పోచారం మున్సిపల్‌తో పాటు మండలంలో ఎటు చూసినా రాఖీ వేడుకల సందడి కనిపించింది.

## రక్షాబంధన్ భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక



ఘట్‌కేసర్‌లోని పార్టీ కార్యాలయంలో ఎంపిపి సుదర్శన్‌రెడ్డికి రాఖీ కడుతున్న జిల్లా మహిళామోర్చ అధ్యక్షురాలు విజయలక్ష్మి

**ఘట్‌కేసర్, ఆగస్టు 31, ప్రభాతవార్త:** ప్రతి అక్కాచెల్లెలకు సోదరునిగా ఉండి సేవ చేస్తానని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు-ఘట్‌కేసర్ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్‌లోని పార్టీ కార్యాలయంలో గురువారం బిజెపి మండలశాఖ ఆధ్వర్యంలో రక్షాబంధన్ వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపిపి సుదర్శన్‌రెడ్డికి జిల్లా మహిళామోర్చ అధ్యక్షురాలు విజయలక్ష్మి, మండల అద్యక్షురాలు నవనీత, పోచారం మున్సిపల్ అధ్యక్షురాలు సరిత తదితరులు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలియజేయగా వారికి ఎంపిపి వైఎస్ఆర్, మండలశాఖ అధ్యక్షులు చలువాది ప్రవీణ్‌రావులు చీరెలను అందజేశారు. రాజకీయాలకు అతీతంగా సోదరిమణులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి అండగా నిలుస్తానని ఎంపిపి పేర్కొన్నారు. భారతీయ సంస్కృతి, సాంప్రదాయల్లో రక్షాబంధన్‌కు విశేషమైన ప్రాచుర్యం ఉందని ప్రపంచ దేశాలు మెచ్చేలా ప్రధాని నరేంద్రమోడీ భారతదేశ ప్రాముఖ్యను చాటుతురన్నారని పేర్కొన్నారు. మేడ్చల్ గడ్డపై ఈసారి బిజెపి జెండా ఎగురవేయడానికి పార్టీ శ్రేణులు ఐక్యంగా ముందుకు సాగాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో పోచారం మహిళా మోర్చ ప్రధానకార్యదర్శి స్వప్న, జిల్లా బిజేవైఎం ప్రధానకార్యదర్శి శివనాయక్, ఎస్‌సీ మోర్చ అధికార ప్రతినిధి రావుల శ్రీకాంత్, పోచారం మున్సిపల్ ప్రధానకార్యదర్శి నరేశ్, కిసాన్‌మోర్చ అధ్యక్షులు వీరారెడ్డి, నాయకులు సత్యనారాయణరెడ్డి, అనిల్, మధుసూధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తైక్వాండోలో క్రీడాకారులకు ఎంపిపి సన్మానం

**ఘట్‌కేసర్, ఆగస్టు 31, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలం ఎదులాబాద్ గ్రామానికి చెందిన త్వైకాండో క్రీడాకారులు కార్తీక్, ఆదిత్య, మణికంఠ ఇటీవల బెంగళూరులో జరిగిన జాతీయ స్థాయి త్వైకాండో పోటీల్లో పాల్గొని బండారు, వెండి పతకాలను సాధించారు. ఈసందర్భంగా అంబేద్కర్ విగ్రహం ఆవరణలో స్థానిక బిజెపి నాయకుల ఆధ్వర్యంలో ముగ్గురు విద్యార్థులను సన్మానించారు. ఎంపిపి సుదర్శన్‌రెడ్డి విచ్చేసి త్వైకాండో క్రీడాకారులను శాలువాలతో సన్మానించి మిఠాయిలు తినిపించారు. ఎదులాబాద్ నుంచి వివిధ క్రీడల్లో అంతర్జాతీయ స్థాయికి ఎదిగిన క్రీడాకారులు ఉన్నారని త్వైకాండోలో చిన్నపిల్లలు జాతీయస్థాయిలో రాణించి గ్రామానికి మంచి పేరు తెచ్చారని ఎంపిపి అభినందించారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు వైఎస్ రెడ్డి ట్రస్టు ఆధ్వర్యంలో ఎల్లప్పుడూ సహకారం అందిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో బిజెపి మండల ప్రధానకార్యదర్శి శ్రీశైలం, గ్రామ అధ్యక్షులు కుమారస్వామి, ఎస్‌సీ మోర్చ మండల అధ్యక్షులు మల్లేశ్, నాయకులు హరికృష్ణ, వెంకటేశ్, నర్సింగ్, మల్లేశ్, నరేందర్‌రెడ్డి, అంజనేయులు, నాగరాజు, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొదించుకోవాలి

**ఘట్‌కేసర్, ఆగస్టు 31, ప్రభాతవార్త:** విద్యార్థులు నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకునేందుకు కృషి చేయాలని ఉస్మానియా బిజినెస్ ఇంక్యుబేటర్ డాక్టర్ హఫీజ్‌బాషా అన్నారు. ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్‌లోని అనురాగ్ విశ్వవిద్యాలయంలో గురువారం 'స్మార్ట్‌హాక్స్' అనే అంశంపై 48 గంటల హ్యాకథాన్ నిర్వహించారు. ఏయూ కృత్రిమ మేధస్సు విభాగం కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిధిగా హఫీజ్‌బాషా, గౌరవ అతిధిగా వేవ్‌లాబ్స్ టెక్నాలజీజ్ ముఖ్య నిర్వహకుడు దెబిప్రసాద్‌బెనర్జీలు హజరై జ్యోతిప్రజ్వలన చేసి హ్యాకథాన్‌ను ప్రారంభించి ప్రసంగించారు. ఈసందర్భంగా తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుంచి 250 మంది విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకోగా సెప్టెంబర్ 2 వరకు హ్యాకథాన్ కొనసాగనుంది. ఈకార్యక్రమంలో ఏయూ రిజిస్ట్రార్ బాలాజీ ఉట్ల, స్టూడెంట్స్ స్ట్రాటజీ డైరక్టర్ అనురాగ్ పల్లా, ఇంజనీరింగ్ డీన్ వి.విజయ్‌కుమార్, ఏఐ విభాగాధిపతి మల్లికార్జున్‌రెడ్డి, కార్యక్రమం సంచాలకులు తృప్తి, పరదీప్, విద్యార్థి సంచాలకులు సాయి కార్తీక్, కార్తీక్‌రావులు పాల్గొన్నారు.




ఏయూలో స్మార్ట్‌హాక్స్ హ్యాకథాన్‌లో పాల్గొన్న దెబిప్రసాద్‌బెనర్జీ, హఫీజ్‌బాషా



మైనారిటీ నేత మహమూద్‌కు రాఖీ కడుతున్న పావనీ వినయ్‌కుమార్

## గాంధీనగర్‌లో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

**చిక్కడపల్లి, ఆగస్టు 31 ప్రభాతవార్త:** గాంధీనగర్ డివిజన్ పరిధిలో గురువారం బిజెపి మైనారిటీ మోర్చ రాష్ట్ర నేత ఎండి.మహమూద్ నివాసంలో రక్షాబంధన్ వేడుకలు ఘనంగా జరిగాయి. గాంధీనగర్ కార్పొరేటర్ ఎ.పావనీ వినయ్‌కుమార్ ఈ సందర్భంగా మహమూద్‌కు రాఖీ కట్టి మిఠాయిలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెవైఎం పూర్వ జిల్లా అధ్యక్షుడు ఎ.వినయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. గాంధీనగర్ డివిజన్ పరిధుల్లో రక్షాబంధన్ వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా జరిగాయి.

**కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో...**



రాఖీలు కట్టిన సోదరిమణులతో ఎమ్మెల్యే కెపి.వివేకానంద్(పేట్‌బషీరాబాద్)

**కుత్బుల్లాపూర్ జోన్, ఆగస్టు 31 ప్రభాతవార్త :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలో రాఖీ పండుగ వేడుకులు ఘనంగా జరుపుకున్నారు. సోదరిమణులు సోదరులకు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకలను పురస్కరించుకొని ఎమ్మెల్యే కెపి.వివేకానంద్, ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజులకు ఆయా ప్రాంతాల మహిళా ప్రజాప్రతినిధులు, వివిధ విభాగాల అధ్యక్షురాలు, మహిళలు వారి కార్యాలయంలో కలిసి రాఖీలు కట్టారు.

## అంబేద్కర్ విగ్రహానికి కాంగ్రెస్ నేతల క్షీరాభిషేకం

**ఉప్పల్, ఆగస్టు 31 ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ చరిత్రలో నిలిచిపోతుందని పలువురు కాంగ్రెస్ పార్టీ నేతలు పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం కాంగ్రెస్ పార్టీ ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ చేసిన సందర్భంగా డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడు ఎం.పరమేశ్వర్‌రెడ్డి, సీనియర్ నేతలు మేకల శివారెడి , పసుల ప్రభాకర్‌రెడ్డి, కార్పొరేటర్ ఎం.రజితరెడ్డి, ఎస్సీ సెల్ చైర్మన్ లింగంపల్లి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే ఎస్సీ ఎస్టీలకు తగు న్యాయం జరుగు తుందని, ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు తవిడబోయిన గిరిబాబు, బోరంపేట కృష్ణ, తెల్కల మోహన్‌రెడ్డి, ఈగ అంజయ్య, బాకారం లక్ష్మణ్, అమరేశ్వరి, దేవిరెడ్డి, రేణుక, సోము బాలమణి, అనిత, సల్ల ప్రభాకర్‌రెడ్డి, రఘునాద్‌రెడ్డి, గోరిగె నగేష్, చంద్రశేఖర్‌రెడ్డి, మంద మురళీ తదితరులు పాల్గొన్నారు.

## రూ.85లక్షలతో వార్డు కార్యాలయం : ఎమ్మెల్యే బేతి



వార్డు కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బేతి, కార్పొరేటర్

**ఉప్పల్, ఆగస్టు 31 ప్రభాతవార్త :** ఉప్పల్ పెద్ద మసీదు వద్ద రూ.85లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన వార్డు కార్యాలయాన్ని గురువారం ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, కార్పొరేటర్ ఎం.రజిత పరమేశ్వర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా వార్డు కార్యాలయం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా వార్డు కార్యాలయంలో ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. కార్పొరేటర్ వార్డు కార్యాలయంలో అందుబాటులో ఉంటారని తెలిపారు.కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీర్ ఎల్.నాగేందర్, ఎఇ సాయికిరణ్, బిఆర్ఎస్‌నేతలు వెంకటేశ్వరరెడ్డి, గరిక సుధాకర్, మస్కు సుధాకర్, కాంగ్రెస్ పార్టీ నేతలు బాకారం లక్ష్మణ్, బోరంపేట కృష్ణ, తవిడబోయిన గిరిబాబు, ఈగ అంజయ్య, ఈగ సంతోష్, లింగంపల్లి రామకృష్ణ, సోము జంగయ్య, తుమ్మల దేవిరెడ్డి, గొరిగె నగేష్, పార్టీ నేతలు పాల్గొన్నారు.

## బిజెపి కార్యాలయంలో ఘనంగా రక్షా బంధన్ వేడుకలు

**సరూర్‌నగర్, ఆగస్టు 31 ప్రభాతవార్త:** మహేశ్వరం నియోజకవర్గంలోని నాదర్‌గుల్‌లోనున్న నియోజకవర్గ బిజెపి కేంద్ర కార్యాలయంలో రక్షా బంధన్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నియోజకవర్గం నుండి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన మహిళలు, యువతులు, బాలికలు నియోజకవర్గ బిజెపి ఇంఛార్జి అందెల శ్రీరాములు యాదవ్‌కు రాఖీలు కట్టారు. అదే విధంగా మహిళా మోర్చా నాయకురాళ్లు, పార్టీ మహిళా నాయకురాళ్లు కూడా కార్యాలయానికి వచ్చి అందెలకు రాఖీలు కట్టి అందెలను ఆశీర్వదించారు.

## ప్రయోజనాలు పొందేందుకు అవకాశం కల్పిస్తుంది

**శంషాబాద్ ఆగస్టు31,ప్రభాతవార్త :** డిటిహెచ్ విభాగంలో నాయకునిగా కొనసాగుతున్న టాటా ప్లే,ఈ పండుగ సీజన్‌లో నగదుకు తగిన అతిపెద్ద విలువైన ఆఫర్‌లలో ఒకదాన్ని పరిచయం చేస్తోంది.ప్రజలకు సరసమైన ధరలో వినోదాన్ని అందించేందుకు ప్రత్యేకంగా రూపొందించిన ఉత్తేజకరమైన ధమాకా ఆఫర్‌తో కొత్త కనెక్షన్‌ని పొందే కొత్త చందాదారులు టాటా ప్లే నుంచి అన్ని ప్రయోజనాలను పొందేందుకు అవకాశం కల్పిస్తుంది.వినియోగదారుడు వారి సభ్యత్వాన్ని రీఛార్జ్ చేసుకునేందుకు,వ్యాల్యూ యాడెట్ సేవలను అందుకునేందుకు ఆ మొత్తాన్ని వినియోగించుకోవచ్చని తెలిపింది.

## ప్రజానటి జమున : వంశీ రామరాజు




సుజారమణను సత్కరించిన దృశ్యం

**హైదరాబాద్, ఆగస్టు 31 ప్రభాతవార్త:** వంశీ సంస్థతో తొలి నుంచి అనుబంధం ఉన్న ప్రజానటి జమునతో సుజారమణకు సన్నిహితురాలని వంశీ సంస్థల అధినేత, కళాబ్రహ్మ డాక్టర్ వంశీ రామరాజు అన్నారు. ఎంతో ఖ్యాతి నటిగా, పార్లమెంటేరియన్‌గా గుర్తింపు పొందినా పీవీ నరసింహారావు వంశీ ప్రధానులు బాగా తెలిసినా పద్మా అవార్డుల కన్నా ప్రజానటే నాకు గొప్ప బిరుదు జమున అనే వారని వివరించారు. బుధవారం రాత్రి చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో సుజారమణ కల్చరల్ అకాడమి నిర్వహణలో విఖ్యాత నటి జమున 87వ జయంతి సభ జరిగింది. ముఖ్యఅతిథిగా వంశీ రామరాజు పాల్గొని మాట్లాడుతూ జమున ఆత్మగౌరవం, ఆత్మాభిమానం కల నటి అని, సుజారమణతో సన్నిహితంగా ఆమె ప్రయాణాలు చేసేవారని తెలిపి, సుజాతను రామరాజు సత్కరించారు. సంఖ్యాశాస్త్ర నిపుణులు దైవజ్ఞశర్మ, శైలజ సుంకరపల్లి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జమున సినీ పాటలను సుజారమణ, బైరి శ్రీనివాస్, యశస్వి, ఇందునయన తదితరులు మధురంగా ఆలపించారు. రమణారావు వ్యాఖ్యానం సందర్భోచితంగా నిర్వహించారు.

## గణేష్ నవరాత్రోత్సవాలను నిర్వహణకు చర్యలు : ఎమ్మెల్యే

**చిక్కడపల్లి, ఆగస్టు 31 ప్రభాతవార్త:** రాష్ట్రప్రభుత్వం గణేష్ నవరాత్రోత్సవాలను వైభవోపేతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు. ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లోని శ్రీలక్ష్మీగణపతి దేవాలయంలో సెప్టెంబరు 18 నుంచి నిర్వహించ తలపెట్టిన నవరాత్రోత్సవాలకు సంబంధించిన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం గాంధీనగర్ కార్పొరేటర్ ఎ.పావనీవినయకుమార్, ఆలయం చైర్మన్ ముచ్చకుర్తి ప్రభాకర్, ఈవో లక్ష్మారెడ్డితో కలిసి ఆవిష్కరించారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం మట్టివిగ్రహాలను పంపిణీ చేస్తామని, నియోజకవర్గంలో ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేస్తామని, మండపాల నిర్వాహకులు ఎటువంటి ఆందోళన చెందాల్సి అవసరం లేదన్నారు. కార్యక్రమంలో బిజెవైఎం పూర్వ జిల్లా అధ్యక్షుడు ఎ. వినయకుమార్, దేవాలయం పునర్‌నిర్మాణ కమిటీ సభ్యులు సి.వెంకటగోవిందరావు, మోహన్‌రావు, డాక్టర్ ఎన్.వెంకటరమణ, ఎస్‌వి.రమణమూర్తి, హారిత, రాజా శ్రీనివాస, దశరత్, హనుమంతరావు, కె.రాజు, జానకీ సురేఖ, అరుణ శ్రీ, స్వరూప, మాజీ కార్పొరేటర్ మాచర్ల పద్మజ, బిఆర్ఎస్ నేతలు గుండు జగదీశ్‌బాబు, గడ్డమీది శ్రీనివాస్, పున్న సత్యనారాయణ, రవిశంకర్‌గుప్త, ఎం.వి.జనార్ధన్, రాజ్‌కుమారన, ముచ్చకుర్తి పద్మ, తుడుం రాజేందర్, తుడుం లక్ష్మి, సుధాకర్, బిజెపి గాంధీనగర్ డివిజన్ అధ్యక్షుడు రత్నాసాయిచంద్, ఆకుల సురేందర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉపకర్మ, యజ్ఞోపవీత కార్యక్రమాలు

**సరూర్‌నగర్, ఆగస్టు 31 ప్రభాతవార్త:** మీర్‌పేట్ శివసాయినగర్ కాలనీలోని శ్రీ గౌరీ నీలకంఠేశ్వర స్వామి సమేత శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయంలో శ్రావణ పౌర్ణమి, జంధ్యాల పౌర్ణమి సందర్భంగా గాయత్రీ సేవా సంఘం ఆధ్వర్యంలో నూతన వటువులకు ఉపకర్మ కార్యక్రమం, యజ్ఞోపవీత కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈసందర్భంగా వేదపండితులు బ్రహ్మశ్రీ దేవరకొండ లక్ష్మీ నర్సింహ స్వామి శాస్త్రి వేద మంత్రోచ్చారణలతో కార్యక్రమాన్ని ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు వెంకట కృష్ణారావు, వెంకట రమణ, ప్రధాన అర్చకుడు లక్ష్మీ గణపతిరావులతో పాటు పలువురు పాల్గొన్నారు.

## సాంప్రదాయబద్ధంగా రాఖీ పౌర్ణమి వేడుకలు



సామ నర్సింహారెడ్డికి రాఖీ కడుతున్న మహిళలు

**సరూర్‌నగర్, ఆగస్టు 31 ప్రభాతవార్త:** సోదర, సోదరీమణుల మధ్య అనురాగానికి, ఆత్మీయతకు ప్రతీకగా నిలిచే రక్షా బంధన్ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. పండుగను ప్రజలు సాంప్రదాయబద్ధంగా జరుపుకున్నారు. సాగర్‌రోడ్డు వెంకటరమణ కాలనీలోని తెలంగాణ రాష్ట్ర మేయర్స్, మున్సిపల్ చైర్మన్స్ అసోసియేషన్ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు, బడంగ్‌పేట్ మాజీ చైర్మన్ సామ నర్సింహారెడ్డి నివాసంలో ఆయనకు మహిళలు రాఖీలు కట్టారు.

## కల్తీ ఐస్‌క్రీం తయారు చేస్తున్న వ్యక్తి అరెస్ట్




కల్తీ పదార్థాలతో ఐస్‌క్రీం తయారు చేస్తున్న నిందితుడిని అరెస్ట్ చేసిన పోలీసులు

**ఉప్పల్, ఆగస్టు 31 ప్రభాతవార్త :** గడువు ముగిసన పదార్థాలతో ఐస్‌క్రీం తయారు చేస్తున్న ఒక కంపెనీపై రాచకొండ ఎస్ఒటి పోలీసులు దాడి చేసి ఒక వ్యక్తిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం..ఉప్పల్ చిలుకానగర్ మల్లికార్జుననగర్ ప్రాంతంలో నివసించే సుశీల్ లాల్(24) గడువు ముగిసిన ఐస్‌క్రీంలు తయారుచేసి విక్రయిస్తున్నట్లు తెలిపారు. అదే ఇంటిలో కల్తీ పదార్థాలతో ఐస్‌క్రీం తయారు చేసి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నాడని తెలిపారు. దీంతో కంపెనీపై దాడిచేసి గడువు ముగిసిన ఐస్‌క్రీం పదార్థాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వివిధ రకాల ఐస్‌క్రీంలతోపాటు నిందితుడిని అదుపులోకితీసుకుని ఉప్పల్ పోలీసులకు అప్పగించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## శ్రీరాఘవేంద్రస్వామి ఆలయంలో ఆరాధన ఉత్సవాలు ప్రారంభం

**శామీర్‌పేట, ఆగస్టు 31, ప్రభాతవార్త** తూంకుంటలోని శ్రీగాయిత్రీ మహాక్షేత్రంలోని శ్రీరాఘవేంద్రస్వామి 352వ ఆరాధన ఉత్సవాలు గురువారం ప్రారంభమైనాయి. శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీలోని శ్రీగాయిత్రీ మహాక్షేత్రంలో ఉన్న శ్రీరాఘవేంద్రస్వామి ఆరాధన ఉత్సవాలు ప్రారంభమైనాయి. మూడు రోజుల పాటు ఆరాధన ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు వివరించారు. వేద బ్రాహ్మణుల మంత్రోచ్ఛరణల మధ్య రాఘవేంద్రస్వామి వారి బృందావనానికి వెన్నతో అభిషేకం చేశారు. పాలపంచామృత అభిషేకం, పాదపూజ, కనకాభిషేకం, తులసి అర్చన, హస్తోదకం, తీర్థ ప్రసాద వితరణ, సాయంత్రం పల్లకి సేవ, రథోత్సవం,అష్టావధాన సేవ, మంగళహారతి కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వామి వారి ఆరాధన ఉత్సవాలనుకు మండల, మున్సిపాల్టీ పరిధిలోని భక్తులు పాల్గొని పూజలు చేశారు. ఆలయ వ్యవస్థాపకులు ఎస్ఎల్ఎన్ మూర్తి ఆధ్వర్యంలో ఆరాధన ఉత్సవాలు ప్రారంభమైనాయి. దీనిలో పలువురు నిర్వాహకులు, వేదపండితులు, భక్తులు పాల్గొన్నారు.

## జిల్లాలోని ఐదు అసెంబ్లీ నియోజకవర్గాలకు కాంగ్రెస్ టికెట్‌కు పలువురు దరఖాస్తులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 31, ప్రభాతవార్త** మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలోని ఐదు అసెంబ్లీ స్థానాలకు కాంగ్రెస్ పార్టీ టికెట్స్‌ను ఆశిస్తూ పలువురు కాంగ్రెస్ నాయకులు గాంధీభవన్‌లో ధరఖాస్తులు చేసుకోవటం జరిగింది. జిల్లా వ్యాప్తంగ పరిశీలిస్తే మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ టికెట్ కోసం 6మంది కాంగ్రెస్ నాయకులు ధరఖాస్తులు చేసుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. అయితే మేడ్చల్ నియోజకవర్గానికి చెందిన టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు రొయ్యపల్లి మహేశ్‌గౌడ్, యూత్ కాంగ్రెస్ నాయకులు పీసరి మహిపాల్‌రెడ్డి, శామీర్‌పేట మండల మాజీ జడ్పీటిసి పొలమొల్ల బాలేశ్, కాంగ్రెస్ నాయకులు గువ్వ రవి, టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్(జంగయ్యయాదవ్)లు ధరఖాస్తులు చేసుకున్నారు. మరీ వీరిలో టికెట్ ఎవరిని వరిస్తోనని సందిగ్దత పరిస్థితి నెలకొంది. మరి కొందరు కొత్త వారు కూడ కాంగ్రెస్ టికెట్ కోసం ప్రయత్నాలు చేస్తున్నట్లు కూడ ప్రచారం జరుగుతుంది. ముందు నుంచే హరివర్ధన్‌రెడ్డి, వజ్రేశ్‌యాదవ్‌లు మేడ్చల్ కాంగ్రెస్ టికెట్ కోసం విశ్వప్రయత్నం చేస్తూ పార్టీ కార్యక్రమాలతో పాటు ప్రజల్లో ఉంటున్నారని చెప్పవచ్చు. అదే విధంగ మల్కాజ్‌గిరి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి జిల్లా డిసిసి అధ్యక్షులు నందికంటి శ్రీధర్, కాంగ్రెస్ నాయకులు అన్నా వెంకటసత్యనారాయణ, బోనగిరి సురేశ్‌యాదవ్‌లు కాంగ్రెస్ టికెట్ కోసం ధరఖాస్తులు ముగ్గురు మాత్రమే చేసుకున్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంకు 12మంది, కూకట్‌పల్లికి 16మంది, ఉప్పల్‌కు 6మంది కాంగ్రెస్ నాయకులు ధరఖాస్తులు గాంధీభవన్‌లో దాఖలు చేసినట్లు సమాచారం. వీరిలో కాంగ్రెస్ టికెట్‌లు ఎవరిని వరిస్తాయని వేచి చూడాల్సిందే మరీ.. మేడ్చల్ అసెంబ్లీ స్థానం కాంగ్రెస్ టికెట్ మాత్రం ఉత్కంఠతగ ఉంటుందని జోరుగా ప్రచారం కొనసాగుతుంది. అయితే మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా వ్యాప్తంగ పరిశీలిస్తే మేడ్చల్ నుంచి గతంలో ఉన్న వారితో పాటు కొత్తవారు కూడ టికెట్ ఆశిస్తున్నట్లు జోరుగా ప్రచారం జరుగుతుంది.

## విద్యార్థులపై భౌతికదాడులకు పాల్పడిన శ్రీనిధి యాజమాన్యంపై కేసు నమోదు చేయాలి



ఘట్‌కేసర్ ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న ఏఐవైఎఫ్ నాయకులు ధర్మేంద్ర, సత్యప్రసాద్

**ఘట్‌కేసర్, ఆగస్టు 31, ప్రభాతవార్త:** యంనంపేట్‌లోని శ్రీనిధి కళాశాలలో అకారణంగా డీటైన్ చేసిన విద్యార్థులను పైతరగతులకు ప్రమోట్ చేయాలని కోరడానికి వెళ్లిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులపై బౌతికదాడులకు పాల్పడిన శ్రీనిధి ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యంపై వెంటనే కేసు నమోదు చేయాలని ఏఐవైఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. ఘట్‌కేసర్ ప్రెస్‌క్లబ్‌లో గురువారం ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి కె.ధర్మేంద్ర, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు టి.సత్యప్రసాద్‌లు మాట్లాడుతూ డీటైన్ చేసిన విద్యార్థులకు న్యాయం చేయాలని శ్రీనిధి కళాశాల వద్దకు వెళ్లిన వారిని గేటు వద్ద ఆపి వేసి విచక్షణా రహితంగా, బౌతిక దాడులు చేయించిన యాజమాన్యంపై రాష్ట్ర ఉన్నత విద్యామండలి అధికారులు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఉన్నత విద్యామండలి, జేఎన్‌టియు నిబంధనలకు విరుద్ధంగా శ్రీనిధి యాజమాన్యం వ్యవహరిస్తుందని, మొదటి సంవత్సరం విద్యార్థులను ఎందుకు డీటైన్ చేశారో యాజమాన్యం స్పష్టం చేయాలని, ధనార్జనే ధ్యేయంగా విద్యార్థుల జీవితాలతో శ్రీనిధి ఆటలాడుకుంటుందని వారు ఆరోపించారు. డీటైన్ అయిన విద్యార్థుల నుంచి రెండవ సంవత్సరంకు సంబంధించిన పూర్తి ఫీజును సైతం శ్రీనిధి యాజమాన్యం వసూలు చేసిందని, దాడులకు దిగిన వారిని చట్టపరంగా శిక్షించి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈసమావేశంలో ఏఐవైఎఫ్ ఘట్‌కేసర్ మండల అధ్యక్షులు బాబు, సంపంగి శివ, మహేందర్, గిరిలు పాల్గొన్నారు.

## శ్రీఉజ్జయినీ మహాకాళీ ఆలయంలో చండీహోమం

**బేగంపేట ఆగస్టు 31, ప్రభాతవార్త :** సికింద్రాబాద్ శ్రీఉజ్జయినీ మహాకాళీ అమ్మ వారి ఆలయంలో గురువారం చండీ హోమం నిర్వహించారు. గురువారం ఉదయం 9.30 గంటలకు దేవాలయంలో పౌర్ణమిని పురస్కరించుకుని అమ్మవారికి హోమం నిర్వహించారు. హోమంలో 200మందికి పైగా భక్తులు పాల్గొని అమ్మవారి ఆశీర్వాదం తీసుకున్నారు.

## పరిశుభ్రతపై అవగాహన పెంచడమే లక్ష్యం

**శామిర్‌పేట ఆగస్టు31,ప్రభాతవార్త :** తమ ఫ్లాగ్‌షిప్ ప్రచారం డెట్టాల్ బనేగా స్వాస్త్ ఇండియా ద్వారా అతిపెద్ద పరిశుభ్రత ఒలింపియాడ్ డెట్టాల్ హైజీన్ ఒలింపియాడ్ రెండవ ఎడిషన్‌ను ప్రముఖ వినియోగదారుల ఆరోగ్యం,పరిశుభ్రత సంస్థ రెకిట్ ప్రకటించింది.పిల్లల్లో అనారోగ్యాలను నివారించడంలో పరిశుభ్రత యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహనను పెంపొందించే లక్ష్యంతో.ఈ విలక్షణమైన చొరవ పిల్లలకు పరిశుభ్రత ఆరోగ్యకరమైన అలవాట్ల గురించి తెలుసుకోవడానికి ఒక పరస్పర చర్చా వేదికను అందిస్తుంది. తమ మిషన్‌ను ఎన్నడూ లేని విధంగా మొదటిసారి తమ చొరవను విస్తరిస్తున్నట్లు వెల్లడించింది.


మోత్కుపల్లి గ్రామంలో అన్నాకు రాఖీ కడుతున్న చెల్లెలు


తమ్ముడుకి రాఖీ కడుతున్న అక్కా


పూడూరు మండలం కడ్మూరులో అన్నకు రాఖీ కడుతున్న చిన్నారి


మంబాపూర్‌లో తమ్ముడికి రాఖీ కడుతున్న అక్క

# మండలంలో ఘనంగా రాఖీ పండుగ వేడుకలు


అన్నకు రాఖీ కడుతున్న చెల్లేలు

**కోట్‌పల్లి మండలంలో..**

**కోట్‌పల్లి ఆగస్టు, 31 ప్రభాతవార్త;** కోట్‌పల్లి మండలంలో ఘనంగా రాఖీ పండుగ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని మోత్కుపల్లి,రాంపూర్, జిన్నారం, కరీంపూర్, బార్వాద్,నాగసాన్‌పల్లి, ఎన్నారం, ఎన్కెపల్లి తదితర గ్రామాలల్లో గురువారం నాడు రాఖీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయానే ప్రతి ఇంటి ముందు ముగ్గులు వేసి పండుగ వేడుకలు జరుపుకున్నారు. సంవత్సరానికి ఒక్కసారి వచ్చే పండుగ రాఖీ పండుగ అన్న చెల్లెలు అనుబంధానికి గుర్తుగా ప్రత్యేక గుర్తుగా రాఖీ పండుగ అని చెప్పుకుంటారు.అన్న చెల్లెలు,అన్న తమ్ముడులకు రాఖీలు కట్టారు.అన్నా చెల్లెలకు, అక్కాలకు పేగు బంధం ప్రేమను రాగాలకు పెంచే రోజు రాఖీ పండుగ ఈ పండుగ రోజున అన్నా తమ్ముల్లు, అక్కా చెల్లలుకి జీవిత కాలం ఒకరికి ఒక్కరు రక్షణగాకవచంతో భరోసా ఇచ్చుకునే పండుగే రక్షాబంధన్..ఇంటి ఆడబిడ్డలకు ఎంతటి కష్టం వచ్చిన నేనున్నాను అని దైర్యం ఇచ్చి తన కష్టాన్ని క్షణంలో మరిపించే పదం అన్నా తమ్ముడు,అమ్మ పంచిన ప్రేమతో అన్ని సమయాల్లో అండగా నిలిచి తల్లిలా మంచి కోరేది మన అక్క చెల్లెలు..అలా ఏనుగు అంత దైర్యం ఇచ్చే ప్రతి అన్న తమ్ముడుకి అలాగే తల్లిలా అన్నా తమ్ముడులకు అలాగే తన ప్రేమను పంచుతూ వారి మంచిని కోరే చెల్లెలకు అక్కలకు శుభాకాంక్షలు తెలుపుకోని స్వీట్‌లు తినిపించుకున్నారు.

**పూడూరు మండలంలో..**

**పూడూరు, ఆగష్టు 31, ప్రభాతవార్త :** అన్నా చెల్లెళ్ళ, అక్కా తమ్ముళ్ల అనుబంధం జన్మజన్మల సంబంధం, జాబిలమ్మకిది జన్మదినం అనే భావనతో జరుపుకునే రాఖీ పౌర్ణమి (రక్షాబంధన్)పండుగను గురువారం పూడూరు మండలం పరిధిలోని వివిధ గ్రామాల్లో సోదర.సోదరీమణులు ఘనంగా జరుపుకున్నారు.ప్రతి ఏడాది శ్రావణమాసం శుక్లపక్షం పౌర్ణమినాడు వచ్చే ఈ రక్షాబంధన్ (రాఖీ పండుగ)వయస్సుతో సంబంధం లేకుండా తరతరాలుగా కొనసాగుతున్న సోదరభావానికి నాందిగా నిలుస్తోంది.ఈ సందర్భంగా కేవలం రక్త సంబంధీకులకే కాకుండా కుల మతాలకు అతీతంగా ప్రతిఒక్కరు ఎల్లవేళలా సుఖసంతోషాలతో జీవించాలని కోరుకుంటూ ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటూ అన్నలకు చెల్లెళ్ళ.తమ్ముళ్లకు అక్కలు నుదుట తిలకం దిద్ది,రాఖీలు కట్టీ,స్వీట్లు పంచుకున్నారు. రాఖీలు కట్టేందుకు ఇంటికి వచ్చిన ఆడపడుచులకు తమ సోదరులు పాదాభి వందనాలు చేస్తూ తమకు తోచిన విధంగా నగదుబహుమతితోపాటు చీరలను అందజేశారు. ఈ సందర్భవంగా రాఖీలు,స్వీట్‌హౌస్ షాపుల్లో గిరాకి రద్దీగా ఉండడంతో.రాఖీల ధరలు అమాంతం పెంచేశారు.

**పెద్దేముల్ మండలంలో..**

**పెద్దేముల్, ఆగష్టు 31, ప్రభాతవార్త:** నీకు నేను రక్షా నాకు నీవు రక్ష అంటు అన్నాదమ్ముల్ల అక్కాచెళ్ళెల్ల అనుబంధానికి ప్రతీకగా జరుపుకునే పండుగ రాఖీ పండుగ. గురువారం రాఖీ పండుగను పురస్కరించుకొని పెద్దేముల్ మండలంలోని ఆయా గ్రామాలలో రక్షాబంధన్‌ను ఘనంగా జరుపుకున్నారు. సోదరులకు సోదరిమణులు రాఖీలు కట్టి వారి మీద ఉన్న ప్రేమను తెలుపుతారు. అక్కాచెల్లెల్లకు అండగా ఉంటు వారిని కాపాడుతామనే భరోసాను అన్నదమ్ములు ఇస్తారు. ఒకే తల్లి కడుపున పుట్టిన అన్నాచెల్లెల్లే కాకుండా వరుసకు అన్నయ్యె అయ్యేవారికి కూడా రాఖీని కడుతారు. పూర్వం ద్రౌపది శ్రీ కృష్ణునికి రాఖీ కట్టినట్లు పురాణాలు చెబుతున్నాయి.అంతేగాకుండా శ్రీ మహాలక్ష్మి బలిచక్రవర్తికి రాఖీ కట్టినట్లు చెబుతారు. రాఖీ పౌర్ణమిని పురస్కరించుకొని అక్కా చెల్లెల్లకు అన్నాదమ్ముల్లు వారికి తోచిన కానుకలు అందజేసి వారి ఆశీర్వాదాలు పొందుతారు.

**బొంరాస్‌పేట్ మండలంలో...**

**బొంరాస్‌పేట్,ఆగస్టు31,ప్రభాతవార్త :** బొంరాస్‌పేట్ మండల వ్యాప్తంగా గురువారం రక్షాబంధన్ వేడుకలు చిన్నారులు,పెద్దలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఒక్కరికి ఒక్కరు రక్షాబంధన్ శుభాకాంక్షలు తెల్పున్నారు. రాఖీలు కట్టి "నాకు నీవ్వు రక్ష-నేనే నీకు రక్ష "అంటూ తమ సోదరులకు మహిళలు రాఖీలు కట్టి అశీర్వదించి శుభాకాంక్షలు చేప్పుకున్నారు.


ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డికి రాఖీలు కడుతున్న మహిళలు

**కొడంగల్ మండలంలో...**

**కొడంగల్,అగష్టు 31ప్రభాతవార్త :** నేను నీకు రక్షా..నీవు నాకు రక్షా అంటూ అన్నాచెల్లెలి అనుబంధం జన్మజన్మల సంబంధం అంటూ రాఖీ పండుగను కొడంగల్‌తో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో ప్రజలు రక్షాబంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు.రక్షాబంధన్ పర్వదినాన్ని పురస్కరించుకొని గురువారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డికి మహిళా సంఘాల మహిళలు,ఆశా,అంగన్‌వాడీ,బీఆర్ఎస్ మహిళా విభాగాలు నాయకులు ఆనందమ్మ,మంజుల, అన్నుభాయి తదితరులు రాఖీలు కట్టి స్వీట్లు తినిపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు అన్నాచెల్లెళ్ళ అనుబంధానికి ప్రతిరూపం రక్షాబంధన్ అంటే మహిళలకు రాక్షాబంధన్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు.ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం మహిళలతో కిటకిటలాడింది.

## ఓటర్లకు ఏవైన సందేహాలు ఉంటే నివృత్తి చేసుకోవాలి
### -తహసీల్దార్ కిషన్


తహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఓటర్ల అవగాహన వేదిక

**పెద్దేముల్, ఆగస్టు 31, ప్రభాతవార్త:**
ఓటర్లకు ఏవైన సందేహాలు ఉంటే నివృత్తి చేసుకోవాలని తహసిల్దార్ కిషన్ సూచించారు. వికారాబాద్ జిల్లా కలెక్టర్ నారాయన్‌రెడ్డి ఆదేశానుసారం గురువారం పెద్దేముల్ మండల తహసిల్దార్ కార్యాలయంలో ఓటర్ల అవగాహన వేదికను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ కిషన్ మాట్లాడుతూ ఓటు హక్కు దేశ,రాష్ట్ర భవిషత్తును నిర్ణయించేందుకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ప్రస్తుత ఎన్నికల సమయంలో ప్రతి పౌరుడికి ఓటు ఎంతో కీలకమని, ప్రపంచ స్థితి గతులను మార్చె ఆయుధం ఒక్క ఓటు మాత్రమేనని అన్నారు. బాధ్యతయుతమైన పౌరులుగా మన ఓటు హక్కును తెలివిగా ఉపయోగించుకోవాలని అన్నారు. మన సమాజం బాగుండాలంటే ఓటు వేయడం మన కర్తవ్యమని అన్నారు.అందుకు 18 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరు తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని అన్నారు. ఫామ్ 6, ఫామ్ 7, ఫామ్ 8కు సంబందించిన ఏవైన సందేహాలు ఉంటే నివృత్తి చేసుకునేందుకే ఓటర్ల అవగాహన వేదికను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రాజురెడ్డి, ఇంచార్జ్ అధికారి భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

## కట్టమైసమ్మ దేవాలయ పునర్నిర్మాణానికి శంకుస్థాపన


మైసమ్మ దేవాలయ నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న దృశ్యం

**శంషాబాద్ ఆగస్టు31,ప్రభాతవార్త :**
శంషాబాద్ పురపాలక సంఘం పరిధిలోని చిన్న గొల్లపల్లి చెరువు కట్టపై పునర్నిర్మిస్తున్న కట్ట మైసమ్మ దేవాలయ నిర్మాణానికి స్థానిక కౌన్సిలర్ చెన్నం అశోక్ గురువారం భూమి పూజ చేశారు.పండితుల వేదమంత్రోచ్చారణల మధ్యన తెలంగాణ సంప్రదాయం ప్రకారం భూమిపూజ నిర్వహించారు.పెద్ద సంఖ్యలో హాజరైన గ్రామస్థుల సమక్షంలో శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా చెన్నం అశోక్ మాట్లాడుతూ...అనేక దశాబ్దాల క్రితం ఇక్కడ దేవాలయం నిర్మించారని ఆలయం అతి చిన్నదిగా ఉండడంతో అన్ని హంగులతో నూతన ఆలయాన్ని పునర్ నిర్మించనున్నట్లు తెలిపారు.చెరువు ఆహ్లాదకరమైన వాతావరణంలో ప్రజలు భక్తిశ్రద్ధలతో పూజలు చేసుకునేందుకు వీలుగా ఆలయాన్ని సుందరంగా తీర్చిదిద్దానున్నట్లు చెన్నం అశోక్ వివరించారు. దేవాలయంతో పాటు చెరువు కట్టను కూడా సుందరీకరించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.గొల్లపల్లి చెరువు ఎప్పుడు నీటితో కలకలాడుతుందని ఈ చెరువు మినీ ట్యాంక్ బాండ్‌గా తీర్చిదిద్దడానికి ప్రయత్నిస్తానని చెన్నం అశోక్ అన్నారు.అమ్మవారి ఆలయం వద్ద భక్తులు ప్రశాంతంగా పూజ చేసుకోవడానికి అనువైన వాతావరణాన్ని కల్పిస్తామని అన్నారు.స్థానిక నాయకులు యాదగిరి ,కొండ గణేష్ గౌడ్,చిక్కిరి శేఖర్,వెంకటేష్ గౌడ్,సంతోష్ రెడ్డి,చెన్నం సతీష్, సుధాకర్ రెడ్డి,ప్రవీణ్ అంజయ్య,చెన్నం రవి,ఎర్ర సిద్దులు,భాస్కర్, నర్సింగ్, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి సబితాఇంద్రారెడ్డిని కలిసిన సినీ నటుడు తనికెళ్ల భరణి


మంత్రిని కలిసిన సినీనటుడు తనికెళ్ల భరణీ.

**రంగారెడ్డిజిల్లా ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 31, (ప్రభాతవార్త) :**
సినీ నటుడు, రచయిత అయిన తనికెళ్ల భరణి గురువారం తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డిని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రితో తనికెళ్ల భరణి పలు విషయాలపై చర్చించారు. అనంతరం మంత్రి సబితాఇంద్రారెడ్డికి, మంత్రి కుమారుడు యువ నేత కార్తీక్‌రెడ్డికి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సమావేశంలో మంత్రి కుమారుడు కార్తీక్‌రెడ్డి, ఉన్నారు.

## బీఆర్ఎస్‌లోకి భారీగా చేరికలు


ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన నాయకులు

**కొడంగల్,అగష్టు 31ప్రభాతవార్త**
కొడంగల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీలోకి చేరికల పరంపర కొనసాగుతుంది.గురువారం కొడంగల్ మున్సిపల్ పరిధిలో 30కి పైగా కుటుంబాలు ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు.స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో 30కి పైగామాల కుటుంబాలు ఎమ్మెల్యే సమక్షంలో పార్టీలో చేరారు.మున్సిపల్ కౌన్సిలర్ మధుసుదన్‌యాదవ్ అద్వర్యంలో సంఘం జిల్లా అద్యక్షులు వెంకటయ్య,మండల అద్యక్షులు నర్సింహులు అద్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు.పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే పార్టీ కండువాలతో సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు కొడంగల్ నియోజకవర్గంలో గతంలోఎన్నడూ లేని విధంగా కేవలం 4 సంవత్సరాల్లో అనేక అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని అన్నారు.ఎళ్ళవేళలా ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నాడని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏయూలో ఉత్సాహంగా రాఖీ కార్యక్రమం

**ఘట్‌కేసర్, ఆగష్టు 31, ప్రభాతవార్త:**
ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్‌లోని అనురాగ్ విశ్వవిద్యాలయంలో రాఖీ ఈవెంట్‌ను ఉత్సాహంగా నిర్వహించారు. ఏయూ మేనేజ్‌మెంట్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సబ్-జీ మైక్రోఎంటర్ ప్రైజెస్‌లో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని రిజిస్ట్రార్ డాక్టర్ బాలాజీ ఉట్ల సందర్శించి వివరాలు తెలుసుకున్నారు. వివిధ విభాగాల విద్యార్థులు ప్రదర్శనలో పర్యావరణ అనుకూలమైన రాఖీలు, రవ్వ లడ్డూలు, డ్రైఫ్రూట్ లడ్డూలు, చాక్లెట్, కప్-కేక్‌లు, గ్రీటింగ్ కార్డులు, మిల్క్‌స్వీట్లు, పూరాన్ పోలీలు తదితర పదార్థాలను విక్రయించారు. తెలంగాణలోని ప్రీమియర్ ప్రైవేటు యూనివర్సిటీ అనురాగ్ విశ్వవిద్యాలయంలో విద్యార్థులను ప్రోత్సహించేందుకు పలు ఈవెంట్లను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో మేనేజ్‌మెంట్ విభాగాధిపతి డాక్టర్ వి.విష్ణువందన, మెకానికల్ విభాగాధిపతి డాక్టర్ కె.శ్రీనివాస్‌చలపతి, అధ్యాపకులు,సిబ్బంది పాల్గొన్నారు.



ఏయూలో రాఖీ ఈవెంట్ సందర్శిస్తున్న రిజిస్ట్రార్ బాలాజీ

# మళ్లీ సిఎం కెసిఆరే : ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి

## -పూడూరు మండలంలో కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్‌లోకి భారీగా చేరికలు

**పూడూరు,ఆగష్టు 31 , ప్రభాతవార్త :**
ఈ సారికూడా మళ్లీ సిఎం కేసిఆరే అవుతారని ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి జోష్యం చెప్పారు.మండల సమాచార హక్కుచట్టం కన్వీనర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు దేవనోనిగూడెం వెంకటయ్యతోపాటు ఆయన అనుచరగనం వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం పూడూరు వ్యవసాయ క్షేత్రంలో ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ ఫలాలను చూసి ప్రజలు భారీఎత్తున బిఆర్ఎస్‌వైపు మొగ్గు చూపుతున్నారని అన్నారు.గతంలో ఏ ప్రభుత్వం వ్యవసాయ రంగంపై శ్రద్ధ చూపలేదని,తెలంగాణ ఏర్పడ్డ అనతి కాలంలోనే రైతులకు 24 గంటల ఉచిత కరెంట్ ఇచ్చిన ఘనత సిఎం కెసిఆర్ కే దక్కుతుందన్నారు.తెలంగాణలో బిఆర్ఎస్ యాట్రిక్ సాధించి మూడోసారి అధికారంలోకి వస్తోందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేసిన బిఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు అండగా ఉండాలని కోరారు.సంక్షేమ పథకాలను ప్రతిఒక్కరికి అందేలా చూడాలని ప్రజా ప్రతినిధులకు సూచించారు.ప్రజల తాగు.సాగునీటికోసం మిషన్ భగీరథ,మిషన్ కాకతీయ,రైతులకు రైతుబంధు,రైతుభీమా వంటి పథకాలను అమలు పరుచడం జరిగిందన్నారు.కొత్త,పాత అన్న తేడాలేకుండా వెంకటయ్య వర్గానికి తగిన ప్రాధాన్యతను ఇస్తానని బరోసా ఇచ్చారు.బిఆర్ఎస్ పార్టీలో చేరిన వెంకటయ్య మాట్లాడుతూ విలువలతో కూడిన రాజకీయాలు చేయడం హరీశ్వర్‌రెడ్డి కుటుంబానికే సాధ్యమన్నారు.ఈ సందర్భంగా పార్టీలో చేరిన వెంకటయ్యతోపాటు దేవనోనిగూడెం,మిట్టకంకల్,అంగడి చిట్టంపల్లి,గొంగుపల్లి,ఎన్కెపల్లి తదితర గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీనుండి బిఆర్ఎస్ పార్టీలోకి చేరిన నాయకులకు ఎమ్మెల్యే కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ స్పీకర్ కే హరీశ్వర్‌రెడ్డి,ఎంపిపి మల్లేశం,పరిగి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అజారుద్దీన్,మండల సర్పంచుల సంఘం అద్యక్షుడు అనంతరెడ్డి,సర్పంచులు ఉదాన్ రావు బుచ్చన్న యాదవ్,వినోద్‌గౌడ్,మండల బిఆర్ఎస్ పార్టీ అద్యక్షుడు మహిపాల్‌రెడ్డి,మండల బిఆర్ఎస్‌పార్టీ సీనియర్ నాయకులు అజీం, ధను,రయీస్ ఖాన్,రాంచెంద్రారెడ్డి,రాంరెడ్డి,టి రాజేందర్,శ్రీనివాస్‌గుప్తా,హరీశ్వర్‌రెడ్డి,అమీర్‌అలీ పలు గ్రామాల ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.


పూడూరు వ్యవసాయ క్షేత్రంలో దేవనోనిగూడెం వెంకటయ్య డిఆర్ఎస్ కండుదా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి తదితరులు

# కల్వకుర్తి గెలుపును కెసిఆర్‌కు కానుకగా ఇస్తాం

## -ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్


గోలిని అభినందిస్తున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

**ఆమనగల్లు, ఆగస్టు31, ప్రభాతవార్త:**
వచ్చే ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా ప్రణాళికబద్దంగా ముందుకు సాగుతూ కల్వకుర్తిలో మరోసారి బీఆర్ఎస్ పార్టీ విజయఢంకా మ్రోగించి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు విజయకానుకనందిస్తామని కల్వకుర్తి ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్ అన్నారు. 60వేల మంది కార్యకర్తల బలంతో నేతలను సమన్వయం చేసుకుని అసమ్మతికి తావులేకుండా అందరం ఏకతాటిపై నిలబడి ఎన్నికల బరిలోకి దిగుతామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్ర ఫుడ్ కమీషన్ చైర్మన్‌గా నూతనంగా ఎంపికైన గోలి శ్రీనివాస్‌రెడ్డిని అభినందించి విలేకరులతో మాట్లాడారు. ఈమేరకు ఎమ్మెల్యే మాట్లాడుతూ కల్వకుర్తి నియోజకవర్గంలో బీఆర్ఎస్‌పార్టీ తిరుగులేనిశక్తిగా ఆవిర్భవించిందన్నారు. ముఖ్యమంత్రి ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమాభివృద్ధి పథకాలను ప్రజలు ఆదరిస్తున్నందునే బీఆర్ఎస్‌పార్టీలో రికార్డు స్థాయి సభ్యత్వాలు నోచుకుంటున్నాయన్నారు. పార్టీలో నెలకొన్న సమస్యలు సమసిపోయేలా కృషి చేసి ఏకమై ఎన్నికల బరిలోకి దిగుతామన్నారు. నిబద్దతతో పనిచేసే ప్రతినాయకునికి ముఖ్యమంత్రి కేసీఆర్ పదవులు ఇచ్చి తగిన గుర్తింపునిస్తున్నారన్నారు. దశాబ్దాలకాలంగా గోలి శ్రీనివాస్‌రెడ్డి పార్టీకి అందించిన సేవలను గుర్తించినందునే ఫుడ్ కమీషన్ చైర్మన్ పదవి వరించిందని ఆయన ఉదహరించారు. అంతకు ముందు గోలి శ్రీనివాస్‌రెడ్డిని శాలువాతో అభినందించారు. కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ జక్కుఅనంతరెడ్డి, సురేందర్‌రెడ్డి,రూపం వెంకట్‌రెడ్డి, సురమళ్ళ సుభాష్, నాగిళ్ళ తిరుపతయ్య, చంద్రశేఖర్‌రెడ్డి, రూపం వెంకట్‌రెడ్డి, రమేశ్‌నాయక్, చలిచీమల సతీష్, జంతుక కిరణ్, టి. రామకృష్ణ, సుమన్‌నాయక్, వస్పుల శ్రీరామ్ తదితరులు ఉన్నారు.

# ముక్కంఠీశ్వరా...మన్నించూ..!

**-నర్సప్పగూడలో శివలింగాన్ని ధ్వంసం చేసిన దుండగులు**
**-సంఘటన స్థలాన్ని పరిశీలించిన విహెచ్‌పి ,బిజెపి నేతలు**
**-దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్**


ధ్వంసమైన శివలింగాన్ని పరిశీలిస్తున్న సర్కిల్ ఇన్స్ పెక్టర్ సురేష్

**నందిగామ ఆగస్టు31,ప్రభాతవార్త :** నందిగామ మండలం నర్సప్పగూడ వెంకటగిరి కొండపై వెలిసిన పురాతన శివలింగాన్ని గుర్తు తెలియని దుండగులు ధ్వంసం చేసిన సంఘటన బుధవారం సాయంత్రం వెలుగులోకి రావడంతో తీవ్ర సంచలనం సృష్టించింది.ఆలస్యంగా వెలుగు చూసిన ఈ సంఘటన సమాచారం తెలిసిన సర్కిల్ ఇన్స్‌పెక్టర్ సురేష్ హుటాహుటిన నర్సప్పగూడకు చేరుకొని జరిగిన సంఘటనపై ఆరా తీశారు.గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి పోలీస్ బందోబస్తుతో చర్యలు తీసుకున్నారు.సమాచారం తెలిసిన శంషాబాద్ ఎసిపి రాంచందర్ రావు అదే రోజు రాత్రి గ్రామాన్ని సందర్శించి జరిగిన సంఘటనపై ఆరా తీసి వెళ్లారు.ఈ సంఘటనపై షాద్‌నగర్ నియోజకవర్గం బిజెపి నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి,విశ్వహింధు పరిషత్ నాయకులతో పాటు పలువురు ఆయా పార్టీలకు చెందిన వారు జరిగిన సంఘటనను తీవ్రంగా ఖండించారు.శివలింగాన్ని ధ్వంసం చేసిన దుండగులను తక్షణమే పట్టుకొని కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు.సంఘటన స్థలాన్ని సైబరాబాదు క్లూస్ టీం సందర్శించి అన్ని కోణాలో విచారణ చేపట్టారు.ఎది ఎమైన జరిగిన ఘటనపై అన్ని కోణాల్లో విచారించి విగ్రహం ధ్వంసం చేసిన దుండగులను పట్టుకుంటామని అంతవరకు సంయమనం పాటించి పోలీసులకు సహకరించాలని సర్కిల్ ఇన్స్‌పెక్టర్ సురేష్ గ్రామస్థులను,యువజన సంఘాలకు పిలుపునిచ్చారు.జరిగిన ఘటనను ఖండించిన వారిలో సర్పంచ్ గొవింద్ అశోక్,ఉప సర్పంచ్ కాట్న శేఖర్,జంగిలి కుమార్,సురేందర్,యాదగిరి గౌడ్,బిజెపి నాయకులు మోహన్‌సింగ్,కృష్ణ మోహన్,గ్రామస్థులు ఉన్నారు.

## గురుకుల్‌కు పూర్వవైభవంగా తెచ్చేందుకు కృషి


ఘట్‌కేసర్ గురుకుల్‌లో భవనానికి శ్లాబు పనులను ప్రారంభిస్తున్న మాజీ సర్పంచ్ యాదగిరియాదవ్

**ఘట్‌కేసర్, ఆగష్టు 31, ప్రభాతవార్త:**
గురుకుల్ విద్యాసంస్థకు పూర్వవైభవంగా తీసుకురావడానికి పూర్వ విద్యార్థులు, దాతలు కృషి చేయాలని మాజీ సర్పంచ్-జేసీఎస్ఎస్ వ్యవస్థాపకులు అబ్బసాని యాదగిరియాదవ్ కోరారు. ఘట్‌కేసర్ మున్సిపల్ గురుకుల్‌లో పలు మరమ్మత్తు, సుందరీకరణ పనులను ఆయన శ్రీకారం చుట్టారు. జనచైతన్య సేవాసమితి సహకారంతో శిథిలావస్థలో గోడలు, పగిలిపోయిన పైకప్పు రేకులతో ఉన్న గురుకుల్‌లో విద్యాబోధన చేయడానికి ఉపాధ్యాయులు, నేర్చుకోవడానికి విద్యార్థులు భయపడుతున్నారని ఆయన పేర్కొన్నారు. పాత రేకులు తొలగించి నూతన రేకులు వేయించి తరగతి గదులకు రంగులు వేయించామని, భవనానికి శ్లాబ్ వేయించే పనులు ప్రారంభించినట్లు తెలిపారు. గుంతల్లో మట్టిని పోయించి విద్యార్థులకు సౌకర్యవంతగా క్రీడామైదానం ఏర్పాటు చేయించి ధ్యానమందిరానికి రంగులు వేయించాలమన్నారు. గురుకుల్ పూర్వవిద్యార్థులు, దాతలు మందుకు వచ్చి విద్యాసంస్థను అభివృద్ధి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కబ్జాదారులకు భయపకుండా గురుకుల్ భూములను కాపాడేందుకు పనులు చేపట్టి తన వంతు కృషి చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో పూర్వవిద్యార్థులు, జేసీఎస్ఎస్ సభ్యులు శ్రీనివాస్, బాలకృష్ణ, శ్రీశైలంయాదవ్, పొన్నయ్యయాదవ్, బర్ల రాధాకృష్ణ, శశిధరణ్, శ్యామల ముత్యాలు, అబ్దుల్‌ఖయ్యూమ్, మానుక కుమార్, కిషన్‌రావు, నరేశ్, రాజు, ప్రవీణ్‌యాదవ్, శివరాత్రి సురేశ్, శ్రీనివాస్‌గౌడ్, అక్బర్, బానుయాదవ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా నూలుపూర్ణిమ గాయత్రి వేడుకలు


చెక్కును అందజేస్తున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ నేత సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

**ఆమనగల్లు, ఆగస్టు31, ప్రభాతవార్త:**
ఆమనగల్లు పట్టణంలోని శ్రీమార్కేండేయ దేవాలయ ఆవరణలో గురువారం 37వ నూలుపూర్ణిమ గాయత్రి యజ్ఞం, గాయత్రిధారణ, రక్షబంధనము వేడుకలు ఘనంగా జరిగాయి. రాఖీ పౌర్ణమి సంధర్భంగా ఆమనగల్లు పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నూలుపూర్ణిమ వేడుకలను నిర్వహించారు. బుధవారం రాత్రి స్వామివార్ల ఊరేగింపు, అఖండ భజనలు చేశారు. గురువారం ఉదయం ధ్వజారోహణం, జ్యోతిప్రజ్వలన, గాయత్రి యజ్ఞం, దేవతా మూర్తులకు వస్త్రాలంకరణ, గాయత్రి ధారణ, రక్షాబంధన్, పూర్ణాహుతి, అన్నప్రసాదం చేశారు. 37వ నూలు పూర్ణిమ గాయత్రి వేడుకలకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. భక్తుల రాకతో ఆలయ పరిసరాలు కిటకిటలాడాయి. ఉదయం నుండి సాయంత్రం వరకు వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో దేవాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు ఎంగలి బాలకృష్ణ, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ భీమనపల్లి దుర్గయ్య, అవ్వారి శివలింగం, అప్పంశ్రీను, గాజుల శ్రీను, కోట అశోక్, మామిడిశెట్టి రవి, బావండ్ల శంకర్, చెరుకు రవి, చెరుకు యాదగిరి, గాజుల సత్యనారాయణ, పున్న వెంకటేశ్, మస్న గిరి, అప్పం రాఘవ, బావండ్ల భాస్కర్, బోడ నరేష్, ఎంగలి రఘు, ఎంగలి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

### దేవాలయాభివృద్ధికి ఐక్యత విరాళం

శ్రీమార్కేండేయ దేవాలయాభివృద్ధికి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రేస్ పార్టీ నేత సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి విరాళం అందజేశారు. రాఖీ పౌర్ణమీ పురష్కరించుకుని ఆలయంలో నిర్వహించిన 37వ నూలు పూర్ణిమి గాయాత్రి వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై రూ. 1.50లక్షల చెక్కును అందజేశారు. అంతకు ముందు రాఘవేందర్‌రెడ్డి మార్కేండేయస్వామికి ప్రత్యేక పూజలు చేయగా ఆలయ నిర్వహకులు ఆలయ మర్యాదలతో రాఘవేందర్‌రెడ్డిని సన్మానించారు. గతంలో దేవాలయాన్ని సందర్శించి ఐక్యత ఫౌండేషన్ తరపున ఆలయాభివృద్ధికి తోడ్పాటునందిస్తామని సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి హామి ఇవ్వగా గతంలో కొంత, ఈరోజు చివరి విడత విరాళం అందజేశారు. కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ ఉపాధ్యక్షుడు సుంకిరెడ్డి వరప్రసాద్‌రెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీరాములు తదితరులు ఉన్నారు.

## ఎల్‌హెచ్‌పిఎస్ నాయకుల ముందస్తు అరెస్టులు

**బొంరాస్‌పేట్,ఆగస్టు31,ప్రభాతవార్త :** వికారాబాద్ జిల్లా ఎల్‌ఎచ్‌పిఎస్ అధ్యక్షులు సూర్యనాయక్,నాయకలను పోలీస్‌లు ముందస్తు అరెస్టులు చేయడం జరిగింది.బొంరాస్‌పేట్ మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలంటూ అనేకసార్లు నిరసన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని నేడు ఎమ్మెల్యే పర్యటన ఉన్నందున నిరసనతెల్పకుండా ఉండేందుకు పోలీస్‌లచే ముందస్తు అరెస్టులు చేయించారని సూర్యనాయక్ అన్నారు.ఈ కార్యక్రమంలో ఎల్‌ఎచ్‌పిఎస్ నాయకులు లక్ష్మణ్,రాములు,గణేష్,ఆకాష్ తుల్చ,రాహుల్ తదితరులు పాల్గోన్నారు.


పోలీస్‌లు అరెస్టు చేసిన ఎల్‌ఎచ్‌పిఎస్ నాయకులు